SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

303104

ఆంధ్రపత్రిక

Regd. H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 33

విజయవాడ, శుక్రవారం 3—5—1968 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

ప్రముఖ మాసపత్రిక
భారతి
చదవండి

కె. వోర్ గారి
ఆయుర్వేది
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

1951లో జరిగిన కృష్ణానదీ జలాలకేటాయింపులు మార్చరాదు

బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన

దుర్భిక్ష ప్రాంతాలకై 8 కోట్లు సహాయం

కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 2 : దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకై 8 కోట్ల రూపాయలు మంజూరు చేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిచ్చిన పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

రాయలసీమదుర్భిక్ష ప్రాంతాలనుసందర్శించి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి నేడు విలేఖరులతో ప్రసంగిస్తూ రాయలసీమలో ఘోర దుర్భిక్ష పరిస్థితి వలన ప్రజలు కొన్నిచోట్ల త్రాగటానికి కూడా నీరు లేక, పంటలు పోయి కటకటపడుతున్నారని, పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదని చెప్పారు.

పులివెందల, రాయదుర్గం, కళ్యాణదుర్గం లేపంచర్ల, మున్నగు ప్రాంతాలలో ప్రజలు కొన్నిచోట్ల త్రాగటానికి నీరుకూడా లభించక దీనావస్థలో వున్నారని ముఖ్యమంత్రి అన్నారు. లేపంచర్లలో ఒక వ్యక్తి ఎర్రటి మట్టి నీరును పీపాలో తీసుకువచ్చి "యిదే మము తాగుతున్నాము" అని చూపించారన్నారు.

ప్రజలకు త్రాగటానికి నీరు సరఫరా చేయుట, పశువులు కల్పించటం, వారికి కొంత ఆదాయం కల్పించటానికే కేంద్రాన్ని సహాయాన్ని కోరామని జూన్ వరకే పాటుగున్నర నెలలు అవసరమని, మిగతాది నవంబర్ ఆఖరు అవసరమని ముఖ్యమంత్రి అన్నారు. కేంద్రం సహాయం లభించగలదనే నమ్మకం వున్నదన్నారు.

నిజలింగప్పప్రయత్నాలు తమకు తెలియవని ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 2:

నదీజలాల వివాదం విషయంలో ఆంధ్రప్రదేశ్ యెప్పుడూ తగాదాకు కాలుదువ్వే విధానంలో లేదు. ఇప్పుడు యీ వ్యవహారం కేంద్ర ప్రభుత్వం వారి యెదుట వుంది. 1951లో జరిగినటువంటి కృష్ణా జలాల కేటాయింపులు 50 ఏళ్ల నదీ ప్రవాహ ఎరిమాణాన్ని చూసి చేసినవి.

"ఆ ఒప్పందం ఏ విధంగాను మార్చకూడదు" అని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి యివ్వాళ నదీ జలాల వ్యవహారాన్ని గూర్చి పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ సమస్య పరిష్కారానికి శ్రీ నిజలింగప్ప యత్నం చేస్తున్నారనే విషయాన్ని గురించి అడుగగా తమకు అట్టి వర్తమానం రాలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇంతకూ తగాదా యీ విషయంలో అసేది చూడాలికదా?అన్నారు. 51లో జరిగిన ఒప్పందం మంచిదేనన్నీ ఆలోచించి సమగ్రమయిన సమాచారాన్నిచూసి కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, ప్రణాళికా సంఘ ప్రతినిధులు ఆయా రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు, ప్రభుత్వ ప్రతినిధులు హాజరై న్యాయంగా జరిగినదన్నారు. ఇప్పుడు ఒక సమూనా తీసుకుని దానిపై జరిగే పరిశోధనలను ఆధారంగా తీసుకునేట్లయితే అది ప్రమాదకరమైనదని, అది సర్వ సమగ్రంగా వుండదని ముఖ్యమంత్రి అన్నారు.

ఇప్పుడు కొత్తగా లెక్కలు తీసుకోవాలంటే 15 ఏళ్ళుఅయినా, నదిలో ప్రవాహ ప్రమాణాలను తీసుకోవలసి వుంటుందని ప్రసీజులే చెప్పారు. ఇంతవరకు జరిగిన సమాధాన పత్రాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంతో సహకరిస్తున్నటువంటి ప్రధానకారణం 51 ఒప్పందం అన్ని విషయాలు పరిశీలించి ఎంతో సమంజసంగా ఎంతో న్యాయంగా జరిగిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నచ్చచెప్పటమే నన్నారు.

పి. సి. సి. కార్యవర్గం సభ్యుల పేర్లు

తి రలో ప్రకటన : ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 2 : ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము ఎన్నికల సంఘము స్వచ్ఛందసేవా దళ సంఘము స్థానిక సంస్థల అధ్యక్షుల నిర్ణయసంఘంపేర్లు త్వరలోనే ప్రకటిస్తామని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఢిల్లీలో కొందరితో సమాలోచనలు జరిగిన మాట నిజమని, నిగతాపేర్లు యిక్కడ వారిని కూడా సంప్రదించి నిర్ణయిస్తామని అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, మే 2: బీహార్ మా మంత్రి శ్రీ కె. బి. సాహే, మాజీయునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తనమీద తన సహచరులు మరో పదుగురిమీద దర్యాప్తు చేయటానికి నియమించినసంఘంచెల్లనేరదంటూసుప్రీంకోర్టులో దాఖలు చేసిన అప్పీలు నేడు సుప్రీంకోర్టు "వాన్‌స్టిట్యూషనల్ బెంచ్" కొట్టి వేసింది.



ఉ॥ వియత్నాంపై తిరిగి బాంబింగ్ ?

జాన్సన్ పై ఒత్తిడిపెట్టే సూచన

వాషింగ్టన్, మే 2 : వియత్నాం సమస్యపై సంభాషణలు జరిగే స్థలంపై హనోయ్ తరఫున ఒక ఎంబసీవారికి దాడిచేసి, ఉత్తర వియత్నాంపై తిరిగి బాంబింగ్‌కు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తన శాంతి ఒత్తిడి అధ్యక్షుడు జాన్సన్ గురి కాకపోయినచో అదివారం ఘోరంకన్నున్న సూచనలు కనిపిస్తున్నాయి.

సమాధాన స్థలంపై ఒప్పందానికి రావటానికి కృషి ప్రారంభమైనట్లు అయినవి వార్తలయింది. రాజీ ఆలోచనల గురించి దక్షిణ ప్రతినిధులు చాలా ఆశ్చర్యంగా మాట్లాడుతున్నారు. సమాధాన స్థలంపై పెంటనే అంగీకారం దొరికి అదనాశలు చెయని అమెరికా విదేశాంగ శాఖ పరిశీలకులు భావిస్తున్నారు. జాన్సన్‌లో ఉత్సాహం సడలి పోరుండడంతో వైట్‌హౌస్‌లో అసహనం పెరిగిపోతున్నది.

కంచికచర్ల హత్య కేసు :

పోలీసులు కోరినట్లే సాక్ష్యం చెప్పాను

ప్రాసిక్యూషన్ సాక్షి రాఘవమ్మ ఒప్పుకోలు: గన్నవరం కోర్టులో రెండవ రోజు విచారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గన్నవరం, మే 2 : ఇవాళ విరామ సమయానికి ప్రాసిక్యూషన్ తరపున ఇద్దరు సాక్షుల విచారణ పూర్తి అయింది. సనిడిసెట్టి రాఘవమ్మ, గ్రంథి నారాయణమ్మ, గడ్డె వీరనాగయ్య పొగాకుబారన్‌లో గ్రేడింగ్ పని చేస్తారు. రాఘవమ్మ తన వయస్సుతెలియదని చెప్పింది. బీఫ్ ఎగ్జామినేషన్‌లో కోటేలును మొదట్లో గుంజకుకట్టివేసి ఉండగా చూచానని అప్పుడు 5 గురు ముద్దాయిలే అక్కడ ఉన్నారని ఆమె చెప్పింది. ఆ ఐదుగురు ఆదెమ్మి ఎ 2, నన్నపనేని వెంకటేశ్వరరావు ఎ1, భండారపల్లి వెంకటేశ్వరరావు ఎ3, జొన్నలగడ్డ చిన్ని ఎ 6 గడ్డె కోటేశ్వరరావు ఎ 4, వీరు ఐదుగురు అక్కడ ఉన్నారని చెప్పింది.

తరువాత మళ్లీ గ్రేడింగ్ పని చేస్తున్నప్పుడు అయ్యా, అమ్మా అని కోటేలు పెద్ద కేకలు వేస్తుండగా విని అక్కడ కూలీలందరమూ వచ్చామని అప్పుడు అక్కడ ముగ్గురిని మాత్రమే చూచానని చెప్పింది. వారు ముగ్గురు బండారుపల్లి వెంకటేశ్వరరావు ఎ3, గడ్డె కోటేశ్వరరావు ఎ4, జొన్నల గడ్డ చిన్ని ఎ6, ఈమె ఒకటి, రెండు ముద్దాయిల తరపున వాదిస్తున్న న్యాయవాది క్రాస్ ఎగ్జామినేషన్‌లో తరువు 3 రోజుల క్రిందటే పోలీసులు బలవంతం చేసి ఇక్కడికి తెచ్చి, వారి బంగళాలో ఉంచుకుని తాము చెప్పినట్లు సాక్ష్యం చెప్పక పోతే చాలా బాధలు కలుగుతాయని బెదరించి తమచేత సాక్ష్యం తాను చెప్పినట్లుగా చెప్పించారని అంగీకరించింది. మధ్యలో ఆమె బోన్‌లో నిలబడక కూర్చుండగా కోర్టువారు చూచి నిలబడలేవా అని అడిగి చేరో ఒక స్టూలు తెప్పించి కూర్చోబెట్టి విచారణ కొనసాగించారు. ఆమె సిగ్గుచేత కూర్చోడానికి తటపటాయించింది. అంతేగాక తనతో పాటు గ్రంథి నారాయణమ్మ, నిన్న సాక్ష్యం చెప్పిన ముగ్గురు, ఇంకో పాట్టి ఎల్లమంజ వీరు ఐదుగురు కూడా 3 రోజులబట్టి ఇక్కడ పోలీసుల ఆదీనంలో ఉన్నామని అంగీకరించింది.

తరువాత గ్రంథి నారాయణమ్మసాక్ష్యంలో 1, 2 ముద్దాయిల తరపున న్యాయవాది క్రాస్ పరీక్ష చేస్తుండగా పోలీసుల పనిసాయిన తరువాత ఎన్ని రోజుల తర్వాత నిన్ను పోలీసులు నివారించారు అని అడిగిన ప్రశ్నకు, మొదట్లో 3 రోజులనీ, తరువాత 4 రోజులనీ, తరువాత నాకు బాగా తెలియదని చెప్పింది. మొదటి ముద్దాయిని గుర్తిస్తూ అతని పేరు నన్నపనేని కోటేశ్వరరావు అని చెప్పింది.

తరువాత ఇతర సాక్ష్యం చెప్పిన మొదటి సాక్షిని ప్రాసిక్యూషన్ తిరిగి క్రాస్ పరీక్ష చేస్తూ ఇవాళ నీ భర్త, తమ్ముడు ఇక్కడికి వచ్చారుగదా అని అడగ్గా, భర్త ఇవాళ వచ్చాడని, ముగ్గురు 3 రోజుల బట్టి ఇక్కడే ఉన్నారని చెప్పింది. భర్త బలవంతం మీద సాక్ష్యాన్ని తిరగజేసి చెబుతున్నారుగదా అని అడగ్గా అడేమీ లేదని కూడా ఆమె స్పష్టం చేసింది.

భారత్, పాక్‌లమధ్య సామరస్య సాధనకు రష్యా కొత్తయత్నం

తాష్కెంట్ ఒప్పందం ప్రాతిపదికపై కొసిగిన్ కృషి : లండన్‌లో ఆసియా వర్గాల వెల్లడి

లండన్, మే 2 :

కాశ్మీర్ సమస్యపై భారత్, పాకిస్తాన్‌ల మధ్య సామరస్యం కుదర్చడానికి సోవియెట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్ కొత్త ప్రయత్నం చేశారని నిన్న యిక్కడి ఆసియా దౌత్యవర్గాల వారు తెలియజేశారు.

సోవియట్ యూనియన్ కృషి చేసి సాధించబడిన తాష్కెంట్ ఒప్పందాన్ని పాటించి ఉభయ పక్షాలవారు తమ దోరణులుమలుచుకోవలసిందిగా శ్రీ కొసిగిన్ విజ్ఞప్తి చేసినట్లు ఈ వర్గాల వారు చెప్పారు.

భారత్, పాకిస్తాన్‌ల విషయంలో చైనా మోసపూరితమైన, విచ్ఛిన్నకర ఎత్తుగడలను నిరోధించడం రష్యా ఉద్దేశ్యంగా కనబడుతున్నదని ఈ వర్గాల వారు అన్నారు.

కొసిగిన్ ఇటీవల పాకిస్తాన్ వెళ్లినప్పుడు ఆయుధాలు, యితర సహాయం కోసం అమెరికా, చైనాలపై పాకిస్తాన్ ఆధారపడ్డాన్ని తగ్గించే విషయమై అయూబ్‌ఖాన్‌తో చర్చించారని తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు మారణాయుధాలు కొనటువంటి సైనిక పరికరాలు ఇవ్వడానికి కోసిగిన్ తన సంసిద్ధత తెలియజేసినట్లు ఆసియా ధృవ్యవర్గాల వారు పేర్కొన్నారు.

ఈ సైనిక పరికరాలలో రడార్, ఇంజనీరింగ్, తదితర వ్యూహాత్మక సాధనాలు కలవని ఒకరి ఆయుధాలను, గాని, యుద్ధ విమానాలు గాని సరఫరా చేయడానికి కోసిగిన్ అంగీకరించలేదని పేర్కొన్నారు.

పాక్‌కు టాంకుల సప్లైభారతకుముప్పు

అమెరికా, ఇటలీలకు ఢిల్లీ ఆక్షేపణ : లోక్‌సభలో ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 2:

పాకిస్తాన్‌కు అమెరికన్ ఎం-48 టాంకులను సరఫరా చేయడంపై అమెరికా, ఇటలీలకు భారత్ తన తీవ్ర 'ఆందోళన' వ్యక్తంచేసిందని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో చెప్పారు.

రక్షణ ఖర్చు తగ్గించుకోవలసిందని కొన్ని దేశాలు భారత్‌కు సలహాయిస్తూ, పాకిస్తాన్‌కు సైనిక పరికరాలు యిస్తున్నవని ఆమె అన్నారు. అందువల్ల పరిస్థితినంతటినీ వారికి వివరించి, యిది మన భద్రతపై ఎలాంటి ప్రత్యక్ష ప్రభా

(మిగతా 2 వ పేజీలో)

నేపాల్ పట్ల భారత్ చిన్నచూపు

ఖట్మాండూ పత్రికల ఆరోపణలు

ఖట్మాండూ, మే 2 : నేపాల్‌కు భారత దేశం చెడ్డ పొరుగు దేశంగా ఉంటున్నదని ఆ దేశపు పత్రికలు కొన్ని ఆరోపించాయి.

నేపాల్ నుంచి వెయిలికి బయట నుంచి నేపాల్‌లోకి సరకుల రవాణాకు సంబంధించి భారత్ తాను లోగడ అంగీకరించిన అంతర్జాతీయ ఒప్పందాల మేరకు నేపాల్‌కు సరకుల రవాణా విషయంలో సహాయంచేయటం లేదని ఆ పత్రికల ఆరోపణ. 'పదర్‌లాండ్' అనే పత్రిక యిటీవల ఒక సంపాదకీయం వ్రాస్తూ 1965 జెనీవా ఒప్పందం అమలుగా భారత్ నేపాల్‌కు రవాణా సౌకర్యాలు యివ్వటంలేదు అన్నది.

మరొక పత్రిక నయా సమాజ్ భారత దేశాన్ని 10 సం.లుగా నేపాల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని పరీక్షకు పెట్టే దేశంగా ఆరోపించింది.

యాత్రికులను ఆకర్షించే ఆధునిక హోటళ్ల నిర్మాణం ఆవశ్యకం

విజయవాడ సభలో ముఖ్యమంత్రి వివరణ: మనోరమ హోటల్‌కు ప్రారంభోత్సవం

విజయవాడ, మే 2: విదేశీ యాత్రికులను ఆకర్షించేందుకు వీలుగా ఆధునిక సౌకర్యాలతో, ఉన్నతప్రమాణాలతో కూడినహోటల్స్ నిర్మించవలసిన ఆవశ్యకతఎంతైనా కలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యివ్వాళ పుదయం స్థానిక 'మనోరమ' హోటల్‌కు ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు.

మన సంస్కృతిని, అభివృద్ధిని, ఇక్కడి ప్రకృతి సౌందర్యాలను చూడాలనే అభిలాషతో విదేశీయులు మన దేశం వస్తారని, వారిని మనం ఏ విధంగా ఆకర్షిస్తాం, వారిని ఎలా గౌరవిస్తాం అన్నది ముఖ్యమయిన విషయమని ఆయన అన్నారు.

హోటల్ పరిశ్రమ చాలా లాభదాయకమయినదని, కేంద్ర ప్రభుత్వం కూడా హోటల్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్నదని ఆయన తెలియజేస్తూ, ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆంధ్రలోని ముఖ్యమైన పట్టణాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక వైన హోటళ్ళు నిర్మించాలని సూచించారు.

మనోరమహోటల్ అన్నిలక్షణాలతోసౌకర్యాలతో మనోహరంగా వున్నదని ఆయన ప్రశంసిస్తూ, దేశంలోని ఉత్తమమైన హోటల్స్‌తో దీనిని పోల్చవచ్చునని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమశ్రేణి హోటల్‌గా నిస్సందేహంగా చెప్పవచ్చునన్నారు. విజయవాడను మరింత ఆకర్షవంతంగా, పారిశుద్ధ్యతతో కూడిన దిగా రూపొందించడంలో మున్సిపాలిటీకి ప్రజలు సహకరించాలన్నారు.

మంచి హోటల్ తన పేరు ప్రతిష్ఠలను సదా నిలుపుకోవాలని, ఈ హోటల్ నిర్వాహకులు ఆ గౌరవాన్ని నిలబెట్టగలరని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు. హైదరాబాద్, విశాఖపట్టణంలాంటి చోట్లకూడా ఇలాంటి ఆధునాతనమైన హోటల్స్ నిర్మించడం అవసరమని, ఉత్సాహవంతులు ముందుకు వచ్చి ఇందుకు పూనుకొంటే ప్రభుత్వ సహకారం కూడా వుంటుందని ఆయన తెలిపారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన జనసంఘ, విహారయాత్రా వ్యవహారాలశాఖామంత్రి శ్రీ కొండా లక్ష్మణబాపూజీ ప్రసంగిస్తూ, 18 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ మనోరమ హోటల్ చాలా రమ్యంగా వున్నదని, ఈహోటల్‌లో అమర్చినసౌకర్యాలు పరిశీలిస్తే తక్కువ ఖర్చుతోనే చక్కగా దీనిని నిర్మించారని చెప్పవచ్చునని అన్నారు. హోటల్ పరిశ్రమలో ప్రమాణీకరణతో లెక్కకువచ్చే "3 స్టార్" హోటల్‌గా దీనిని పేర్కొనవచ్చునన్నారు.

వ్యాపారరీత్యా విజయవాడకు ఆంధ్రలో ప్రథమస్థానం కలదని ఆయన అంటూ, ఏదేశీయులకు కూడా ఈ ప్రాంతంలో వ్యాపారావకాశాలు బాగా కలవన్నారు. ఇది కూడలి అనీ యాత్రికులు విరివిగా వచ్చే ప్రదేశమని, ఇలాంటి చోట హోటల్ పరిశ్రమ అభివృద్ధికి మంచి అవకాశాలు కలవని ఆయన చెప్పారు.

ప్రాంతీయంగా శక్తి సామర్థ్యాలు కలవారు హోటల్స్ వ్యాపారం పెంచడానికి పూనుకోవాలని ఇటువంటి ప్రమాణాలు కల హోటల్స్ హైదరాబాద్‌లో కూడా నిర్మించాలని సూచించారు.

ఇటీవల భారత ప్రభుత్వం 5 కోట్ల రూపాయలను హోటల్ పరిశ్రమ అభివృద్ధికి కేటాయించిందని కొన్ని షరతులపై ఈ మొత్తంనుంచి హోటల్ పరిశ్రమికులకు అప్పులు ఇస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొనిఆంధ్రలో హోటల్ పరిశ్రమ అభివృద్ధికి పూనుకుంటే మన ఆదాయం పెంచుకొనడమే కాక యాత్రికులకు కూడా మంచి సౌకర్యాలు కలుగజేసిన వారమవుతామన్నారు. యాత్రాశాఖ, జనసంబంధశాఖలతో సంబంధం వున్నందున హోటల్ పరిశ్రమకు తన శాఖ చేయదగిన మేరకు సహాయం చేయగలదని ఆయన తెలిపారు.

18 లక్షల రూపాయల ఖర్చుతో ఏడంతస్థులతో నిర్మించిన మనోరమ హోటల్ 3 స్టార్ హోటల్ ప్రమాణాలకు అనుగుణంగా

(మిగతా 3 వ పేజీలో)

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వల్ల పజానీకానికి సాంఘిక భద్రత

మొరార్జీ ఉద్ఘాటన : బిల్లుకు సభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 2:

ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, లోక్‌సభలో నేడు ప్రతిపాదించిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ బిల్లును చర్చ అనంతరం సభ ఆమోదం లభ్యమైంది.

అంతకుపూర్వం దీనిని ఆయన ప్రతిపాదిస్తూ ప్రజానీకానికి సాంఘిక భద్రత దీనివల్ల అభ్యం కాగలదని ఉద్ఘాటించారు. జూలై మొదటి తేదీ నుంచి అమలులోకి రాగలదనుకుంటున్న పబ్లిక్ ప్రావిడెంట్‌ఫండ్ నిధిని స్వయం నిధిదారులకు సాంఘిక భద్రతా పథకం క్రింద ఉపకరించగలదని దీర్ఘ కాలిక పొదుపును సమకూర్చగలదని ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

పబ్లిక్ ప్రావిడెంట్‌ఫండ్ బిల్లును సవరణలు ఆయన ప్రతిపాదించారు. ఇది కేంద్ర ప్రభుత్వ ప్రావిడెంట్ ఫండ్‌కు 4.8 శాతం వడ్డీ లభించగలదని ప్రభుత్వ

(మిగతా 2 వ పేజీలో)



నేడే మ్యాట్నీతో ప్రారంభం!
శ్రీ లీలా మహల్ — విజయవాడ.
రోజూ 3 ఆటలు, ఆదివారం ఉదయం ఆటకూడా కలదు.

అంతులేని హత్యలు
(సినిమా స్కోప్ కలర్)
ఈ చిత్రములో థ్రిల్స్‌నుంచి చూడాలి యెదట మీరు గొప్ప బ్యాంకింగు నృత్యములు కోల్పోవుదురుకాన ప్రేక్షకులు మొదటినుండిచూడవలసినదని మనవి.—క్రౌన్ పిక్చర్స్ రిలీజు



అల్లెకివ్వబడును

విజయవాడ— 1 లో ప్రముఖ వ్యాపార కేంద్రమైన గుడివాడ వారి స్థితియందు సీతారామ బిల్డింగ్సులో ఆఫీసులకు, షాపులకు, గోడౌనులకు అద్దెకివ్వబడును.
వివరములకు:— గుడివాడ పేర్రాజు, విజయవాడ—1.

కావలెను

పత్రికారచన, సినిమా రీవ్యూ, నిర్వహణలో అభిలాష కల యువతీ యువకులు కావలెను. ధరావత్తు, కిటుగల నేనేవరు కావలెను.
చిత్రాంగి, విజయవాడ—3.

వ్యాపారము

పేరి జనెస్ మోడల్ ఆల్ పర్పస్ ట్రాన్సిస్టర్ను మీ పేరిమ కాలంలో విశేషంగా విక్రయించి చెలకు రు. 750/ మరియు అధిక లాభములు సంపాదించండి. ఉచిత షరతులకు & కాంటిల్ (ట్రాన్సిస్టర్కు) వ్రాయండి:
Gemini Traders APM-11)
Post Box 1607, Delhi—6.

వ్యాపారము

ప్రతిదినము విశేషంగా విక్రయించ బడు నిత్యవాడక వస్తువులు విక్రయించుటకై ప్రదేశములు చేసి చోట ఏజెంట్లు, స్టాకిస్టులు వెంటనే కావలెను. పెట్టుబడికి లాభకరమైన ప్రతిఫలము, ఆదాయము రాగలదు. అన్ని వివరములు గలవు. నేడే వివరములకై మాకు వెంటనే వ్రాయండి.
P. B. No 3101. మద్రాస్—28.

ఉద్యోగులు కావలెను

ఎస్. ఎస్. ఎల్. సి., మెట్రిక్, లోపు, పైన, తప్పిన 18—35 వయస్సువారు ఏజంట్లుగా రు. 120—140పై స్థిరాకుళం, బొబ్బిలి, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ, రాజమండ్రి, అమలాపురాల్లో కావాలి. దరఖాస్తు అడ్రస్ వ్రాసిన 15 పైసల కవర్చేర్చి వాణిజ్యప్రభ, గుంటూరు-1 కు 23—5—68న, లోగా పోస్టులో పంపి ఫారాలుపొంది నింపి 7—6—68న, లోగా పంపివేయాలి. పిల్లలజేరాలి చార్జీలివ్వబడును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీశాఖ — వేలము ప్రకటన

దిగువ పేర్కొన దినపు, డొంకరాయి (భద్రా) నర్సిపట్నం, తూ. గో. జిల్లా, ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన దినపు డొంకరాయివారి పాటల నిబంధనలనుసరించి శ్రీ దిగువ నుదహరించిన వారిని శ్రీ జిల్లా అటవీ శాఖాధికారి, దిగువ పేర్కొన దినపు వారిచే 6—5—1968 న 2 గంటలకు శ్రీ జిల్లా అటవీశాఖాధికారి వారి ఆఫీసు డొంకరాయి వద్ద బహిరంగంగా వేలము చేయబడును.

1. తోటకూర పేర్కొనుచు మరుపురుగు పదేళ్ల క్రితం నాటి పెంచబడియున్నటు వంటి వృక్షజాలము, వెదురు మరియు వరికేవదలబడినా కలవతో సహా —	3 విభాగములు ఒక్కొక్కటి సుమారు 80.94 హెక్టారులు (ఒక్కొక్కటి సుమారు 200 ఎకరములు)
220 కె.వి. స్టేషను, కేంపు పేరియా. పాలకడుము వగైరాస్థలములో సరుకబడిన కలప మరియు వంట చెరుకుతో సహా -	సుమారు 350. 238 మ. మీ. (12367.19 ఘ.అ.) మరియు సుమారు 275 మెట్రిక్ టన్నులు (271 టన్నులు)

పరదు పాట నిబంధనలు పేర్కొని రు పాకు జిల్లా అటవీశాఖాధికారి, దిగువ పేర్కొన డొంకరాయి వారి కార్యాలయమునుండి గాని లేక రేంజరువారి కార్యాలయమునుండి గాని వారి కార్యాలయము పనివేళలు వేళలయందు దొరకవచ్చును.
(సం) పి. సుబ్బారావు,
జిల్లా అటవీ శాఖాధికారి,
దిగువ పేర్కొన, డొంకరాయి.

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

వేలము నోటీసు

శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములకు రాబడిన రాగి, కంచు, అల్యూమినియం, రత్నపీఠాత్ర మోటారులు, కాగితపు రాబడిన పాతసామానులు, నష్టములు మొదలగునవి 25—5—1968 తారీఖున శనివారమునాడు ఉదయము 11 గంటలకు తిరుపతి దేవస్థానము హెడ్ ఆఫీసు ఖజానాయందు బహిరంగముగా, అమ్ము వారిగా వేలం చేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు దేవస్థానం ట్రెజరీ ఆఫీసు పనిచేయు కాలంలో తెలిసికొనవచ్చును.
(సం) బి. రామచంద్రన్,
డిప్యూటీ ఎగ్జిక్యూటివు ఆఫీసర్.

అపాయకరం ఛానెల్ నిర్మాణానికి కృషి

గుంటూరు కలెక్టర్ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 1 : అప్పాపురం ఛానెల్ నిర్మాణానికి రైతులు ఏకరానికి రు 50 వంతున అధివృద్ధి పన్ను చెల్లించ వలసిందిగా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం విజ్ఞప్తిచేశారు. ఇటీవల జరిగిన ప్రత్యేకపు సమితి - సమావేశంలో శ్రీ వెంకట రత్నం ప్రసంగిస్తూ మంచినీటి సరఫరా పథకాలు చేపట్టడానికి ప్రభుత్వం రు 7.7 లక్షలు మంజూరు చేసినట్లు తెలియ జేశారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ వి. పిచ్చయ్య మాట్లాడుతూ రు 5 లక్షల వ్యయంతో పక్కా వాగు మురుగుపారుదల పథకం త్వరలో చేపట్ట బడుతుందని చెప్పారు. అప్పాపురం ఛానెల్ పథకం వల్ల 87 వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరనుందని అయన చెప్పారు.

సహకార సంఘాల ప్రత్యేక డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ సి. నారాయణస్వామి, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎల్. నరసింహారెడ్డి, పశుసంరక్షణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కె. రాధాకృష్ణమూర్తి, ప్రత్తిపాడు సర్పంచ్, శ్రీమతి చెన్నారెడ్డి ప్రసంగించారు. సమితి అధ్యక్షుడు శ్రీ జి. సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

పశుసంగణాభివృద్ధి కేంద్రం

ముప్పూరు గ్రామంలో నిర్మించిన పశుసంగణాభివృద్ధి కేంద్ర ఉపకేంద్రం భవనానికి రాజ్యసభ సభ్యుడు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి, ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. భవన నిర్మాణానికి శ్రీ ఎం. వీరయ్య చౌదరి రు 20 వేలు విరాళం ఇచ్చారు

ఈ సందర్భంలో జరిగిన సభకు కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేజూరి నాగేశ్వరరావు, శాసన సభ్యులు శ్రీయుతులు చేబ్రోలు హనుమయ్య, వున్నే చినవాగయ్యగారు, వెంకట్రావు గారలు జిల్లా సెంట్రిసిటీ ఆఫీసర్ శ్రీ ఎం. యోగిరెడ్డి, శ్రీ కొండవీటి వెంకటకవి, డాక్టర్ కె. సదాశివరావు గారలు ప్రసంగించారు.

ఎక్కువ సున్నగా గడ్డముచేయుటకు రెండు వైపులా పదును కల

రేజరులో విరిగిపోదు

చాల కాలము మన్నుతుంది

ZENITH

ZENITH

SPECIAL BLADE

సౌఖ్యముగా గడ్డము చేసుకొనుటకు ఎల్లప్పుడూ జెనిత్ బ్లేడులనే వాడండి

హింద్ రేజర్ & బ్లేడ్ కం. మైసేట్ లి

hrb/104

శ్రీశైల మహా క్షేత్రమున జయాభిషేక మహాక్రతువు ఆహ్వాన పత్రిక

ఆస్తిక మహాశయులారా!

శ్రీశైల మహాక్షేత్రమున శ్రీ భ్రమరాంబ మల్లికార్జునుల ప్రీతికరమైన 5—5—68 నుండి 16—5—68 వరకు జయాభిషేక మహాక్రతువు జరుపుటకు పెద్దలు నిశ్చయించినారు. కావున మీరు మీ కుటుంబ సమేతులై జరిగిన పరమేశ్వరుని అనుగ్రహము పొందగోరుచున్నాము.

ఇట్లు,
ధర్మకర్తల సంఘము,
శ్రీశైల దేవస్థానము, శ్రీశైలము.
కార్యనిర్వాహకోద్యోగి,
శ్రీశైలము తేది 22—4—68

కార్యక్రమము

ఆదివారము 5_5_68 :

ఉ. 8—00 విశ్వేశ్వర పూజ అఖండ స్థాపనము, జీర్ణోద్ధరణము హిందూదేవాదాయ ధర్మాదాయ కమిషనరు శ్రీ కొండపల్లి వాసుదేవ రావుగారిచే, 10.00లకు యాగశాలా ప్రవేశం: నవకుండములయందు అగ్నిప్రతిష్ఠ, హవనారంభము. సా. 3. నుండి 5 వరకు హోమములు, 5 నుండి 6.30 వరకు ప్రసిద్ధ విద్వాంసులచే ధర్మ ఉపన్యాసములు, పురాణ ఉపన్యాసములు. సా. 7—00లకు స్వామివారికి నీరాజన మంత్రపుష్పములు.

6_5_68 సోమవారము నుండి 15_5_68 బుధవారము వరకు ప్రతి దినము జరుగు కార్యక్రమం

ఉ. 7 లకు నిత్యార్చనము, గోపూజ, వేద ప్రబంధము, పారాయణములు. ఉ. 8 నుండి 11 వరకు & సా 3 నుండి వరకు హోమములు. 5 నుండి 6.30 వరకు ప్రసిద్ధ విద్వాంసులచే పురాణ ధర్మ ఉపన్యాసములు. సాయంకాలము 7—00 లకు స్వామివారికి నీరాజన మంత్రపుష్పములు.

16_5_68 గురువారము :

ఉదయము 7—00 నిత్యార్చనము, నిత్య హోమములు. 10—00 జయాభిషేక మహాక్రతువుయొక్క పూర్ణాహుతి. సాయంకాలము 6—00 విద్వాంసులచే పురాణోపన్యాసములు రాత్రి 8—00 వరకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జునుల కళ్యాణోత్సవములు.

ముఖ్య సూచన: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ మంత్రులు మున్నగువారందరు అహ్వానితులుగాయున్నారు.

ఫైనాన్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 1 : ఫైనాన్స్ బిల్లును నేడు లోక్‌సభ ఆమోదించింది. దీనిలో 1968—69వ సంవత్సరంలో తలపెట్టిన వస్తువులను లోక్‌సభ ఆమోదించింది. తాము చేసిన వచ్చు ప్రతిపాదనలలో పెద్ద మినహాయింపులు ఏమీ ఇవ్వలేమని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ చెప్పారు.

తపాలా రేట్లను, మిటాయిలపై డ్యూటీలను, సిగాకులతో తయారుచేసే వస్తువులపై పన్నులను తగ్గించడానికి ప్రతిపక్ష సభ్యులు ఆఖరు నిముషంలోకూడా యత్నం చేశారు. తపాలా రేట్లను మించే 44వ క్లాజుపై ప్రతి పక్షాలవారు వోటింగ్ కోరారు. దీనిపై ప్రతిపక్ష సవరణను సభవారు 110—47 వోట్ల తేడాతో వోడించారు. పార్టీ విప్ ఉన్నప్పటికీ కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎస్.ఎస్. దేశ్‌ముఖ్, శ్రీ టి. సేనావా తపాలా రేట్లను తగ్గించాలని కోరారు.

తపాలాశాఖ రు. 25 కోట్లు నష్టంలో నడుస్తున్నదనీ, ఈ విధంగా కలకాలం నడిచే వీలులేదనీ చెప్పుతూ, శ్రీ మొరార్జీదేశాయ్ తపాలా రేట్ల తగ్గింపు వీలులేదన్నారు.

రాజకీయ పన్ను మినహాయింపు మొత్తాన్ని పెంచడానికి కూడా ప్రతిపక్షాలవారు యత్నం చేశారు. కాని అందుకు శ్రీ మొరార్జీ అంగీకరించలేదు.

—:o:—

పాక్ విమానం కూలి 22 మంది మృతి

రావల్పిండి, మే 1: పాకిస్తాన్ ప్రయాణికుల విమానం ఒకటి నిన్న ఉత్తర పాకిస్తాన్‌లో కూలిపోగా అందులోవున్న 22మంది చనిపోయినట్లు రక్షణ మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

విమానంలో ప్రయాణం చేస్తున్న వారందరూ పాకిస్తాన్ వైమానిక, పదాతి దళాల సభ్యులేనని పాక్ రేడియో నేటి సాయంత్రం ప్రసారము చేసింది.

మరణించినవారిలో ఒక వింగ్ కమాండర్, ఒక స్క్వాడ్రన్ లీడర్, పదాతి దళానికి చెందిన ఉన్నతాధికారులు గలరని ఆ ప్రసారంలో పేర్కొన్నారు.

కంప్యూటర్లు ప్రవేశపెట్టే సమస్య

జులైలో కార్మిక మహాసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 2: కంప్యూటర్లను దేశంలోకి పెట్టటం గురించి చర్చించటానికి జూలైనెలలో భారతీయ కార్మిక మహాసభ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, నేడు లోక్‌సభలో కార్మిక మంత్రి శ్రీ జె. ఎల్. పాండే ఒక లిఖిత పూర్వక సమాధానంలో తెలియజేశారు.

—:o:—

బీహారు క్రాంతిదళ్ నుండి 18 మంది ఎం.ఎల్.ఎ.ల వేర్పాటు

పాట్నా, మే : భారతీయ క్రాంతిదళ్‌కు చెందిన 18 మంది బీహారు శాసన సభ్యులు క్రాంతిదల్‌నుండి వీడిపోయినట్లు జనతాపార్టీ అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు శ్రీ కామ్రేడ్ నారాయణసింగ్ నేడు పేలికలలో చెప్పారు. వారు జనతా పార్టీలో చేరనున్నట్లు కూడ ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌కు టాంకులు

(1 వ పేజీ తరువాయి)

పం కలుగ చేస్తుందో వివరించారామని ఆమె చెప్పారు.

అమెరికాకు నిరసన పత్రాలు పంపడం కాక, ఇంకా ఏదో సైకొనాలని సభలోని అన్ని పక్షాల సభ్యులు ప్రధానిని కోరారు. పాకిస్తాన్‌కు అమెరికా అలాంటి సైనిక సహాయం యివ్వడాన్ని 'అమిత్ర చర్య గా భారత్ ప్రకటిస్తుందా అని కొందరు అడిగారు.

ఒక దేశం మరొక దేశానికి యిచ్చినదాన్ని గురించి భారత్ ప్రశ్నించ జాలదని శ్రీమతి గాంధి అన్నారు. ఇలాంటి సైనిక సహాయం వల్ల సంభవించే తీవ్ర పరిణామాలనుపేర్కొని నిరసన తెల్పడమే మనం చేయగలిగిందని ఆమె పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు సైనిక సామగ్రి యివ్వడం పై అమెరికా, ఇటలీ నుంచి వచ్చిన సమాధానాలు 'అసంతృప్తికరంగా' ఉన్నవని అంతకు ముందు విదేశ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ చెప్పారు. దవుత్య పద్ధతుల ద్వారా భారత ప్రభుత్వం ఈ విషయం పై సంప్రదింపులు జరుపుతున్నదని ఆయన తెలిపారు.

పాకిస్తాన్‌కు ఇటలీ ద్వారా టాంకుల సరఫరాపై మన పార్లమెంటులోను, దేశంలోను వ్యక్తమైన తీవ్రభావాలను అమెరికా పరిగణించ గలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

పాకిస్తాన్‌కు రక్షణ ఆర్థిక సహాయం గురించి, శ్రీ కోసిగిన్ గత నెల యిక్కడకు వచ్చినప్పుడు ప్రధాని ఆయనతో ముచ్చటించారా అని శ్రీ బంకా బిహారీదాస్ ప్రశ్నించారు. ఈ ఆర్థిక సహాయం వల్ల పాకిస్తాన్ తన పనులను రక్షణకు మళ్లించుకో గలుగుతుందని ఆయన అన్నారు.

తాము శ్రీ కోసిగిన్‌తో ఈ విషయమై

(మిగతా 3 వ పేజీలో)

విద్యావంతుల నిరుద్యోగంపై పణాళికా సంఘం యోచన

లోక్‌సభలో జైశంకర్‌లాల్ హాథీ వెల్లడి

న్యూఢిల్లీ, మే 2: దేశంలో విద్యావంతులలో నిరుద్యోగం పెరిగిపోవడం ముఖ్యంగా యింజనీర్‌లలో నిరుద్యోగం సమస్య అవడం ప్రభుత్వం గుర్తించింది అని, దీన్ని పరిష్కరించే చుదుకు ప్రణాళిక సంఘం కార్మికమంత్రిత్వ శాఖలో కలసి యోచిస్తున్నదని నేడు లోక్‌సభలో ప్రకటించారు.

అనేకమైన ప్రశ్నలకు సమాధానంయిస్తూ మంత్రి యీ యోచన పూర్తి కాగానే ఉద్యోగాలు కల్పించే కొత్త మార్గాలు రూపొందించబడుతాయని ఆయన చెప్పారు.

శ్రీ రఘువీరసింగ్ శాస్త్రి లేవదీసిన యీ ప్రశ్నపై సభ సమయం అరగంట సేపు చర్చించింది. అర్థిక మాంద్యం కారణంగానే యింజనీర్‌లకు ఉద్యోగావకాశాలు లేక పోవడం ఏర్పడిందని మంత్రి జైశంకర్‌లాల్ హాథీ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన 1962 నుంచి అంకెలను పుదుటారించారు. 1965 లో 17 వేల మంది యింజనీర్‌లు ఖాళీలు 13,000 మాత్రమే వుండటం జరిగింది అని మంత్రి చెప్పారు. 1967 లో ఆ పరిస్థితి యింకా దిగజారి 22 వేల మంది నిరుద్యోగ యింజనీర్‌లకు ఖాళీ 7 వేలు మాత్రం వున్నాయి. అని ఆయన పేర్కొన్నారు.

పాక్‌కు రష్యా ట్రాన్స్‌బుటర్లు

న్యూఢిల్లీ, మే 2: రావల్పిండిలో నిన్న సంతకాలు చేసిన ఒప్పందాన్ననుసరించి పాకిస్తాన్‌కు సైనిక పరికరాలు (ట్రాన్స్‌బుటర్‌లను రష్యా సప్లయి చేస్తుందని పాక్ రేడియో నేడు పేర్కొన్నది.

పాకిస్తాన్ నావల వ్యవహారం

ప్రభుత్వ దర్యాప్తు

మంత్రి భగత్ సమర్థన

న్యూఢిల్లీ, మే 2 : కచ్ తీరంలో స్వాధీనపరచుకున్న 28 పాకిస్తాన్ నావలను విధ్వంసకార్య కలాపాలలోను, చట్ట విరుద్ధ కార్య కలాపాలలోను అవి పాల్గొనడంవల్ల నాటిని తిరిగి స్వాధీనపరచడం జరిగిందని రాజ్య సభలో విదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నేడు సమర్థించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ మోహన్‌ధారియా అందజేసిన సాధారణ తీర్మానంపై మంత్రి ఒక ప్రకటన చేశారు. ముజఫరి, సూర్జాహన్ అనే నావలు మాత్రమే అక్రమ వ్యాపారంతో సంబంధం కలిగి ఉన్నట్టుగా ఆయన చెప్పారు. వాటిపై చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

యుద్ధం చెడిపోవడం వల్ల దుబాయ్‌కి వెళ్ళిన పాకిస్తాన్ నావ ఒకటి జనవరి ఏడున తేదీన సిందోడి ఒడ్డున చేరింది. ప్రవారణ జరిగిన అనంతరం 103 మంది పాకిస్తానీయులను ఫిబ్రవరి రెండవ తేదీన తిప్పి పంపివేయడం జరిగింది.

భారత జలాలలోకి పాకిస్తాన్ నావలు కొన్ని చొచ్చుకు వచ్చినట్లు ఫిబ్రవరి ప్రారంభంలో సమాచారం చేరింది. గట్టి నిఘా మధ్య 29 నావలను పట్టుకోవడం జరిగింది.

పబ్లిక్ ప్రావిడెంట్ పథకం ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

విరాళం ఏమి ఉండదని అన్నారు.

సభ్యుల పేరుతో ఒండే మొత్తాలను సంవత్సరమునుండి మినహాయించడం జరుగుతుందన్నారు.

ప్రస్తుతం ఈ పథకాన్ని అనుసరించి పాతిక వారు రూపాయలు కనిష్ఠ పరిమితిగాను రు. 15000 గరిష్ఠ పరిమితిగాను ఉంటుందన్నారు.

కొన్ని నిబంధనలనుసరించి మొత్తం తీసుకోవడానికి, ఋణాలు తీసుకోవడానికి బిల్లులో సావకాశం కలదన్నారు.

ప్రావిడెంట్ ఫండు ప్రారంభించిన అయిదు సంవత్సరాల తరువాత అందునుంచి డబ్బు తీసుకోవడానికి వీలు ఉంటుంది. పూర్తి మొత్తాన్ని 15 సంవత్సరాల తరువాత తీసుకోవచ్చు.

ఆర్థికమైన అవసరాలు ఉంటే మొదటి అయిదు సంవత్సరాలలో ఋణాలు తీసుకోవడానికి సావకాశం ఉంది.

ప్రావిడెంటు ఫండు మొత్తాలపై కోర్టు డిక్రీలకు సంబంధించి జప్తులు అమలు జరగడానికి సావకాశాలు ఉండవు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ సి. ముత్తుస్వామి బిల్లు పట్ల సంతోషం వ్యక్త పరచారు.

శ్రీ రుబేదాన్ సేథ్, శ్రీ వోం ప్రకాశ్ త్యాగి, శ్రీ డి. సి. శర్మలు కూడా ప్రసంగించారు.

ప్రావిడెంటు ఫండ్ చెల్లించే ప్రతి వారికి ఒకపాస్ బుక్ ఉంటుంది. అందులో ఆ వ్యక్తి చెల్లించిన విరాళాలు నమోదు చేసారు.

—:o:—

న్యూఢిల్లీ, మే2:పాకిస్తాన్‌విదేశాంగమంత్రిగా శ్రీ పరీరుద్దీన్‌పీర్జాదా నేడు పదవి విరమణచేసి రావల్పిండి నుండి పారిస్ వెళ్ళినట్లు పాకిస్తాన్ రేడియో నేడు పేర్కొన్నది.

ఎందులకో ప్రేమ కానుక! అదిగో నిజమైనట్టి ఫలితము!!

జీవన్‌టోన్ సేవించుటకు ఆరంభించి ఎక్కువ లాభమును, మిక్కిలి ఎక్కువ బరువును, శక్తియు పొందినవారందరి ప్రేమికుల ప్రశంసల ప్రవాహము... పేలగొలిచి ఉత్తరములు ప్రతిదినము పొందియు కాని అన్నిటిని ఇక్కడ ఇవ్వుటకు వీలులేక కొన్ని ఉత్తరములను మాత్రము మీ ముందు పెట్టుచున్నాము. మిగిలిన ఉత్తరములను వ్రాసినవారికిని, ఈ స్నేహితులకును కృతజ్ఞతలు.

ఒక డబ్బా మందు సేవించియు, దానివల్ల ఏ లాభమును పొందలేదు. అందువల్లనే తిరిగి ఉత్తరము వ్రాయుచున్నాను. మీ ఉత్తరము ప్రకారము 7 డబ్బాలు సేవించితిని. ఇప్పుడు నాకు మంచి ఆరోగ్యమును, బరువును చేకూరినది. 99 పౌండ్లు వుండిన నా బరువు ఇప్పుడు 130 అయినది. మీరు చెప్పిన ప్రకారము ఫోటోను పంపించెదను. డానన్, 17, సిల్వర్‌పీథ్, బోల్టన్—20.

డాక్టర్ సార్, నేను 6 డబ్బాలు వేరొక మందుకొని సేవించితిని. కాని ఏ లాభమును పొందలేదు. నా స్నేహితుడు చెప్పిన ప్రకారము 'జీవన్‌టోన్' సేవించుటకు ఆరంభించితిని. 4 డబ్బాలు సేవించినవెంటనే 27 పౌనులు అధికమైనది. ఇంకను ఎక్కువబరువు కావలెను. అందువలన ఇంకను 3 డబ్బాలు కావలెను. పంపవలయును. (పి. పి. పి. మూలమున) పి. పి. పాల్ 27, పేపాలీ కలకత్తా—19.

మేనేజర్ సార్, 1000 రూపాయల బహుమానమును, చిత్రములో నటించుటకు అవకాశమును దొరకును—మా యొక్క మందును ఉపయోగించినయెడల—అని పత్రికలో మాకి లభ్యమగును, అంత బరువును, సినిమాలో నటించుటకు మంచి అవకాశమును దొరుకునని ఆశతో మేము అందరమువేరి 10 డబ్బాల మందును తెప్పించితిమి. మేము ముగ్గురు స్నేహితులము సేవించియు లాభము ఏమియు దొరకలేదు. తిరిగి ఆ మందు 10 డబ్బాలు సేవించియు దానివల్ల దేహము మిక్కిలి బలహీనమై పోయినది. మాకు ముందుగనే తెలుసు. 'జీవన్‌టోనుది' సేవించినయెడల తలాలున శరీరము లావు అగుదును. అయితేనేమి గానీ ఆ మందు అని తలచి సేవించితిమి. కాని ఏమారిపోయితిమి. మేము దానితరువాతనే నమ్మకమైన మందు జీవన్‌టోన్ అని తెలుసుకొని జీవన్‌టోనును సేవించుటకు ఆరంభించితిని. జీవన్‌టోను కంపెనీ ప్రచురణను బట్టి 6 డబ్బాలు నేనును, 6 డబ్బాలు నా స్నేహితులును, సేవించితిమి. వారు చెప్పినట్టుగను, నటనములో మారివినట్టుగను తలాలున శరీరము లావైనది. కావలసిన బరువును లభించినది. మమ్ములనుపేసి ఒక చిత్రమును తయారుచేయుటకు మిగుల కృతజ్ఞతలు. పాలఘాట్ కంపెనీ చెప్పినటుల 1000 రూ. అవసరములేదు. కాని నిజంగా మీరుతీయుచిత్రములో నటించుటకు అవకాశము దొరికినందుకు కృతజ్ఞతలు. పి. సుబ్బయ్య, 132, బెంగళూరు.

అయ్యా వైద్యుడా, నా స్నేహితులును నాలాగ చాల బలహీనముగా నుండిరి. జీవన్‌టోనును వదలక సేవించుటవలన కలిగిన లాభముచే వారు గుర్తుపట్టనంతగా మిక్కిలి లావుగా పెరిగిపోయినారు. అట్లే నాకును జరుగవలెనని ఆశతో ఒక డబ్బా కొని సేవించి ఏ లాభమును యివ్వలేదు. వారికిని ఏ లాభమును దొరకలేదు. 5 డబ్బాలు వదలక సేవించుటవలనే దేహము కొంచెము లావు అయినది. నా స్నేహితులు 8 డబ్బాలు సేవించిన వెంటనే శరీరము బాగుగా లావైనది. అదే మాదిరిగా నాకును 3 డబ్బాలు పంపవలసినది. సి. ఎం. మత్తాయి, మధురై.

ప్రియమైన డాక్టరునకు, మీరు చెప్పినప్రకారము ఫోటో పంపియున్నాను. నేను 9 డబ్బాల మందు సేవించితిని. మొట్టమొదట 2 డబ్బాలు సేవించినవెంటనే ఫలము లభించలేదు. అప్పుడు కొంతమంది చెప్పినట్టు వదలక సేవించుటవలన మంచి బరువు లభించినది. 38 పౌనులు అధికమైనదు లభించినది. ఫోటోను పత్రికలో ప్రచురించుటకు నా పూర్ణ సమ్మతము. పి. ఎం. సుందరం, శివలింగపురం, కోయి.

వైద్యులగారికి, నా స్నేహితులు మీ యొక్క జీవన్‌టోనును సేవించి, అనుభవించి, అదేమాదిరిగానే నాకును వారివలె లావును, బరువును లభించినా మంచిది. జీవన్‌టోనును సేవించి మిక్కిలి అధికమైన లావును పొందిన వారినిచూచి, తరువాత భుజించుచుంటిని. అదే మాదిరిగ నా స్నేహితులకు లభించినదో వారికి దొరికిన మాదిరిగా అధికమైన బరువును, లావును నాకు దొరికిన వెంటనే 4 డబ్బాలు వి. పి. పి. మూలముగా పంపవలయును. రు 10—00 దీనితో అడ్వాన్సుగా పంపియున్నాను. ఎం. శివం, సిరైన్ డ్రైవ్, బొంబాయి.

సార్, నాకు ముందుగా పనుపు పిత్తము పట్టియుండినది. వాటినన్నిటిని కుటుంబ డాక్టరు నరికేసినారు. కాని దేహము మిక్కిలి బలహీనమైనది. నా శరీరపుబరువు 72 పౌనులుగా వుండినది. నా కుటుంబ డాక్టరు జీవన్‌టోనునే వదలక సేవించుమని చెప్పిరి. అదే మాదిరిగా 7 డబ్బాలు జీవన్‌టోనును వదలక సేవించితిని. ఇప్పుడు 109 పౌనుల బరువువున్నాను. మంచి ఆరోగ్యముగను వున్నాను. ఇప్పుడు సేవించుటను డాక్టరు ఆపివేయమని చెప్పారు. మీరు చెప్పినట్లు దీనితో నా ఫోటోను పంపియున్నాను. జడ్. జార్జి, 7/32, రిచ్ మవుంటవ్సను, బెంగుళూరు.

సార్, 5 డబ్బాల మందు సేవించియైనది. కాని నేను తలచిన విధముగా 150 పౌనుల బరువు రాలేదు. 23 పౌనులు మాత్రమే కూడియున్నది. ఇంకను నాకు 18 పౌనులు కావలెను. వెంటనే 2 డబ్బాలు వి. పి. పి. మూలముగా పంపవలెను. రవికుమార్, బోర్డుస్కూల్, అండమాన్.

వైద్యుడుగారు, నేను జీవన్‌టోనును సేవించ తలచి 3 మాసములు అయినది. కాని నా స్నేహితులు చెప్పినట్లు వేరొక మందు ఉపయోగించి చూచితిని. అందువలన లాభమేమియు దొరకలేదు. వదలక జీవన్‌టోనును సేవించ ఆరంభించితిని. 2 డబ్బాలు మాత్రమే సేవించిన వెంటనే 15 పౌనుల బరువు అధికమైనది. వెంటనే నా స్నేహితులకును వేరే 10 డబ్బాలు టి. పి. యస్. లారీ మూలముగా పంపవలసినది. ఎం. దేవిడ్, Opp. పర్స్, మండియా, మైసూర్ స్టేట్.

డాక్టరుగారు, 2 సీసాల మందు దొరికినది. కాని 2 సీసాలు విరిగి పోయినవి. వెంటనే 2 డబ్బాలు పంపవలెయును. ఇప్పుడు నేను 6 వ సీసాలో సేవించుచున్నాను. నాకు 32 పౌనుల బరువు మాత్రమే అధికమైనది. ఇంకను అధిక బరువు కావలెను. స్థానం చెప్పినట్లు 2 డబ్బాలు వెంటనే పంపవలెయును. పి. మహమ్మదుకుట్టి, అత్తింకానా నిలంబూరు, తిరువెంగాడి, కేరళ.



సేవించుటకు పూర్వము — 20 దినముల తరువాత — 40 దినముల తరువాత — 70 దినముల తరువాత

జీవన్‌టోన్ లాభములు ఎంత మంచి ఆహారము భుజించినప్పటికిని శరీరములో చర్మముపట్టుకపోయినను, పెరుగుదల లేనప్పటికిని, అజీర్ణము, ఆకలి అడుగులగుట, యౌవనము విడిచి ముసలితనముగాకనబడుట, శరీరము చెడుట, స్పృహ తప్పుట, మొదలగు వానికి "జీవన్‌టోనును" సేవించి మంచి ఫలమును పొందవచ్చును. 'జీవన్‌టోనును' కొన్ని దినములు సేవించుచున్నయెడల చాల త్వరలో లావును, బరువును, మంచి పుష్టియు దొరకుట నిశ్చయము. కొంతమంది చెప్పునట్లుగా అవ్వరకములు వ్యాధులకు ఇది పనికిరాదు. జీవన్‌టోనును సేవించు దినములలో కొంచెము దేహపరిశ్రమ చేయుట అవశ్యము. ఆవిధముగా చేయుకపోయినయెడల అనవసరముగా లావగును. కావలసిన బరువును, లావును దొరికిన వెంటనే సేవించుట ఆపవలెను. లావును, బరువును పునరావృతం దీనిని సేవించకుండుట మంచిది. అనేక మందులు ఉపయోగించియు ఫలము పొందలేనివారు ఒకసారి జీవన్‌టోనును ఉపయోగించండి. 454 గ్రాముల వెల రూ. 10/-

పురుషులు మాత్రము సేవించవలసిన మాత్రలు : దీనిని సేవించిన 10 దినములలో ఫలము లభించును. మిక్కిలి శక్తి కలిగినటువంటి మాత్ర. 60 వయస్సునకు పైబడి వున్నవారికి ఈ మాత్రల మూలముగా ఫలము దొరుకుచున్నది. దాంపత్య జీవితములో విసిగిపోయినవారు ఈ మాత్రల మూలముగా శక్తియు పొందవచ్చును. ... కోర్సు వెల రూ. 15/- ఈ మాత్రయును, జీవన్‌టోనును ఒకేసారి సేవించిన మంచి ఫలము యిచ్చును.

"స్కిన్‌లిమ్స్" "స్కిన్‌లిమ్స్" ఉపయోగించి. మొటిమలు, కోసుకొన్న గాయములు, అమ్మవారు పోసి యేర్పడిన మచ్చలు, తేంబల్, చెమటకాయలు... మొదలగువానిని పోగొట్టి అందమైన ముఖమును పొందండి. 1 సీసా వెల రూ. 12/-

మా రంగుల చిత్రము : మా అందమైన నిజమైన ఫోటోలను ప్రవేశపెట్టియున్నాము. ఏది నిజమైనదని తెలియనలెనన్న మా రంగులని తమరు చూడ వలెను. ఈచిత్రం ఇండియాలో అన్నిచోట్ల ... వెలువరచియున్నాము. మద్రాసు గ్రోబు, మిర్రర్ కోయంబత్తూరువారుదయా, తిరుచ్చి నెల్సింగ్‌టన్ థియేటర్లలో మేము వెలువరచిన చిత్రములను చూడవ

శ్రీ శ్రీ శ్రీ

వీర వెంకట సత్యనారాయణ స్వామివారి

కళ్యాణ మహోత్సవము

తేది 8-5-68 రాత్రి 2-00 గంటలకు



★ ★

తూర్పు గోదావరిజిల్లా పత్రిపాడుతాలూకా అన్నవరం గ్రామములోని రత్నగిరిపై వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవము 1968 సంవత్సరము మేనెల 7వ తేదీనుండి 13వ తేదీవరకు జరుగనుండును. గాన భక్తులు ఈ సదవకాశము వినియోగించుకొని, శ్రీ స్వామివారిని దర్శించుకొని, వ్రతములు, పూజలు జరుపుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి సన్నిధిని జరుగబోవు భక్తి, విజ్ఞాన, వినోద కార్యక్రమములు తిలకించి తరింప ప్రార్థన.

భక్తుల రాకపోకలకు అన్నవరం రైల్వేస్టేషనునుండి శ్రీ దేవస్థానం సత్రమునకు, కొండపైకి, రైలు వచ్చు అన్ని వేళలయందు గుర్రపుబండ్లు, రెండెడ్ల బండ్లు, రిక్షాలు నడుపబడుచున్నవి.

రత్నగిరి,
శ్రీ వి.వి.స. దేవస్థానం
అన్నవరం.

శ్రీ రాజా ఇనుగంటి వేంకటరాజగోపాల సత్య కృష్ణారావు బహద్దూర్‌వారు వంశ పారంపర్య ధర్మకర్తలు.

పి. వెంకటరంగం,
అసిస్టెంటు కమిషనర్ ఇన్‌చార్జి.

ట్రాన్‌సిస్టర్లు

రు. 20/- లకే ట్రాన్‌సిస్టర్
ఆపరేటిన్‌వద్దతిపై రు.20లకే రు.330 విలువగలఆల్‌వరల్డ్ 3బ్యాండ్ ట్రాన్‌సిస్టర్‌పంపబడును.మీఆర్డరు ఇంగ్లీషులో వేవ్రాయండి.
CEYLON TRADERS,
(AP 22) Post Box 1257, Delhi-6.

EDUCATIONAL

Revenue TestPrat I &Criminal Judicial Tests(allParts) (Andhra Pradesh) Questions / Answers Available,Apply: AccountTest Institute, Madras-8.

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పోస్టల్‌ట్యూషన్ ఇవ్వగలము. వైద్యంచేయుటకును, ప్రభుత్వమువారి 'B' రిజిస్ట్రేషనును సంపాదించ సందేహములగుటకును యిదివిమిక్కిలి ఉపయోగమైనది. వివరములుగల తెలుగు ప్రాస్పెక్టస్‌కొరకు ఈ దిగువ యడ్రసుకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపత్స్
6, స్ప్రింగర్సు వీధి,మద్రాసు—1.

సపట్
లోషన్
తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన
మరియు పేరుగాంచిన మందు
SAPAT & CO., BOMBAY 2.

ఏజెంట్లు: ది గ్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాం పేట, విజయవాడ - 2.

డ్రైవర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారికి చెందిన వివిధ డిపోలలోను మరియు డివిజనులలో, గ్రేడ్ II కేటగిరి డ్రైవర్ల ఉద్యోగములలో చాలా ఖాళీలు గలవు.

డ్రైవర్ ఉద్యోగమునకు నిర్ణీత అర్హతల వివరములు :

1. వయస్సు :— తేదీ 1—7—1968 నాటికి 18 యేండ్లకు తక్కువగా 35 యేండ్లకు మించి యుండరాదు. హరిజనులు మరియు షెడ్యూల్డు కులములు మరియు తెగల అభ్యర్థులకు అయిదు యేండ్ల సడలింపు గలదు.

2. అర్హతలు :—
   (ఎ) ప్రాంతీయ భాష చదువుటకు, వ్రాయుటకు తెలిసి యుండవలెను.
   (బి) 5'—4" లక్కువ యెత్తు వుండరాదు.
   (సి) కనీసము 3 యేండ్లుగా హెవీ మోటారు వెహికిల్ డ్రైవింగు పొందియుండవలెను.

డ్రైవరు జీతము స్కేలు రు. 100—3—132.50 మరియు మామూలు అలవెన్సులు చెల్లించబడును. ఎన్నుకోబడ్డ అభ్యర్థులకు కనీసము నెలకు శిక్షణ యివ్వబడును. ఈ శిక్షణ కాలమున జీతముగాని లేక స్టయిపెండ్ గాని యివ్వబడదు.

ఈ ఉద్యోగములందు ప్రవేశింప ఆసక్తిగల అభ్యర్థులను పై అర్హతలు, మరియు వయోపరిమితులు నిర్ణయించి నియమించినయెడల, యీ ప్రకటన విడుదల అయిన 30 దినములలోగా యీ క్రింది ఆఫీసులలో యెవ్వటికైనను స్వయముగా హాజరు కావలెను.

1. డి జనరల్ కంట్రోలర్ ఆఫీసు, పిపిఎస్—అర్‌టిసి— కరీంనగర్.
2. డివిజనల్ కంట్రోలర్ ఆఫీసు, పిపిఎస్—అర్‌టిసి—విజయవాడ.
3. డివిజనల్ కంట్రోలర్ ఆఫీసు, పిపిఎస్—అర్‌టిసి—ఏలూరు.
4. డివిజనల్ కంట్రోలర్ ఆఫీసు, పిపిఎస్—అర్‌టిసి—గుంటూరు.
5. డి జనరల్ కంట్రోలర్ ఆఫీసు పిపిఎస్—అర్‌టిసి—సిటీ బస్‌డిపో, హైదరాబాద్, హైదరాబాద్.
6. డివిజనల్ కంట్రోలర్ ఆఫీసు, పిపిఎస్—అర్‌టిసి—సిటీ డివిజన్ జనరల్ మేనేజరు ఆఫీసు, సికింద్రాబాద్, హైదరాబాద్.

నిర్ణీత అర్హతలన్నియు సంతృప్తి కరముగా పొందియున్న అభ్యర్థులకు, డ్రైవింగ్ టెస్టు నడుపబడును. డివిజనల్ కంట్రోలర్ ఆఫీసులకు హాజరగునప్పుడు అభ్యర్థులు యీ క్రింది వివరములతో వ్రాసియిచ్చి కోరదగియున్నది.

(ఎ) పాస్‌పోర్టు సైజు ఫొటోగ్రాఫ్ ఒకటి మరియు
(బి) రు. 3/— విలువగల పోస్టల్ ఆర్డరు

జనరల్ మేనేజర్.

గుంటూరులో సిగరెట్ ఫ్యాక్టరీ నిర్మాణం

పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ప్రణాళికా మంత్రి నారాయణరెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 1 : గుంటూరులో సిగరెట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలని ఇందుకు ప్రభుత్వం శాయశక్తులా తోడ్పడగలదని రాష్ట్ర ప్రణాళిక, వాణిజ్య శాఖల మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి పేర్కొన్నారు. శ్రీ వాడాయణరెడ్డి నిన్న రాత్రి ఇక్కడ ఎరోధముల గోష్ఠిలో మాట్లాడుతూ స్వయపాలు అనుబంధ పరిశ్రమల స్థాపనకు గుంటూరుజిల్లాలో విస్తారమైన వనరులు కలవని చెప్పారు.

పరిపూర్ణ పరిశ్రమల స్థాపనకు ప్రజలు ఉల్లాసంగా ముందుకు వచ్చి సహకారం నివ్వగలరని, ఈ సందర్భంలో ప్రభుత్వం ప్రజల మధ్య సమన్వయం అవసరమని, మంత్రి పేర్కొనింపారు.

సమాజసిద్ధంగా లభించిన వనరులను సద్వినియోగం చేసుకొని దేశ సౌభాగ్యాన్ని పెంపొందించాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్రంలో సొగసు, పెట్టుబడులు, వేదిమన్నులు, ఉత్పత్తులను పెంచి, స్వయపాలు అనుబంధ పరిశ్రమలు నెలకొల్పవలసిన అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించిందని శ్రీ నారాయణరెడ్డి తెల్పారు.

జిల్లాలో 700 లక్షల రూపాయల వ్యయంతో అయినా అవకిట్టుపిట్టంగా పని చేయు నందుకు మంత్రి విశాదం వ్యక్తం చేశారు.

ఆర్థిక సౌకర్యాలు : ముఖ్యమంత్రి సూచన

(1 వ పేజీ తరువాయి)

పుస్తకి. కేంద్ర యాత్రా వ్యవహారాలశాఖ, ఆంధ్రప్రదేశ్ జనసంబంధ శాఖ అనుమతిని పొందినది.

ప్రారంభంలో హోటల్ మనోరమ డైరెక్టర్ శ్రీ జి. కామరాజు ముఖ్యమంత్రికి జనసంబంధశాఖమంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీ ఆనందమోహన్ ప్రాపెక్టు నివేదిక చదివారు. డైరెక్టర్ శ్రీ పి. భోజారావు ప్రముఖులనుంచి వచ్చిన సందేశాలు చదివి సందర్భ సమర్పణ చేశారు. ఈ ప్రారంభోత్సవానికి సుమారు వెయ్యిమంది హాజరైనారు.

ప్రజలతో సహకరించి, మున్సిపాలిటీ శర్మ పహిస్తే విజయవాడను మంచి పట్టణంగా రూపొందించవచ్చునని ముఖ్యమంత్రి సూచించారు.

స్టేట్ బ్యాంకి కాలనీ

శ్రీ బ్రహ్మానంద రెడ్డి చేప్రారంభం

విజయవాడ, మే 2: విజయవాడ స్టేట్ బ్యాంకి సిబ్బంది కి సంబంధించిన కోపరేటివ్ హౌసింగ్ కాలనీకి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు. ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ ఉద్యోగులకు ఈ విధంగా కాలనీలు నిర్మించి వసతి సౌకర్యాలు కల్పించడం చాల ప్రయోజనకరమని చాల అవసరమని అన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో స్టేట్ బ్యాంకి చాలా ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తున్నదని ఆయన పేర్కొంటూ, ఇలాంటి కాలనీలు ఇంకా నిర్మించగలదన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.

అయితే ఇండ్లు చౌకగా నిర్మించలేకపోతున్నామని, ఇది పెద్ద సమస్యగా వున్నదని దీనికి పరిష్కార మార్గాన్ని ఇంజనీర్లు కనుగొనాలని కోరారు. ఈ సందర్భంలో కోయంబత్తూరు శ్రీ జి. డి. నాయుడు వెయ్యి రూపాయల ఖర్చుతో చిన్న ఇల్లు స్వల్ప వ్యవధిలో నిర్మించిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, చౌకగా గృహ నిర్మాణం సాధ్యమన్న విషయాన్ని ఇది బుజువు చేస్తున్నదన్నారు.

పడమట పంచాయితీ వారు పడమటకు మంచినీటి సౌకర్యాలు, మురుగునీటి పారుదల సౌకర్యాలు, కల్పించాలని కోరుతూ సమర్పించిన వినతి పత్రాన్ని గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ మురుగునీటిపారుదల పథకం క్రమేణా సాధించవలసినదని అన్నారు. మంచినీటి సౌకర్యం కల్పించే పథకం విషయంలో పంచాయితీ కృషి చేస్తే ప్రభుత్వం తోడ్పడుతుందని ఆయన తెలిపారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన హైదరాబాద్ సర్కిల్ స్టేట్‌బ్యాంకు కార్యదర్శి, కోశాధికారి శ్రీ ఎస్. డి. మెహ్రా ఈ గృహ నిర్మాణ పథకాన్ని గురించి వివరించారు. స్టేట్ బ్యాంకి సిబ్బంది సహకార గ్రుహ నిర్మాణసంఘం ఎన్నికయినట్లు అధ్యక్షులు శ్రీ ఎస్. సోల్మన్ రాజు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రరావు నివేదిక సమర్పించారు.

పాకిస్తాన్‌కు టాంకుల సరఫరా

(1 వ పేజీ తరువాయి)

చర్చించ లేదని శ్రీమతి గాంధి చెప్పారు.

శ్రీ ఎస్. ఎస్. మారిస్సాను ప్రశ్నకు శ్రీ ఫఖర్ సమాధానమిస్తూ, టాంకులు సప్లయి చేయడం యింకా ఖరారు కాలేదని, రెండు నెలల క్రితమే కాబోలు దీనికి సంబంధించిన సప్లయిదారులకు ఖరీదు తెలిపారు. అయితే ఈ టాంకులను పాకిస్తాన్‌కు అమ్మకపోతే, మరొక దేశం అమ్మే అవకాశం కలదని ఖరీదు తెలిపింది అయిన అన్నారు. టాంకులను అమ్మడానికి అమెరికా ఖరీదు అభిప్రాయపడ్డదని ఆయన చెప్పారు. అమెరికా, ఇటలీ సమాధానాలు వారికు సంతృప్తి కలిగించలేదని, మన దేశంలోనుకు శ్రేష్ఠంగా నిర్మిస్తుందనగా జరిగింది అయిన అన్నారు.

శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు సమాధానమిస్తూ, టాంకులు అమ్మకం ఆపివేయడం అనేది ఆలోచించవలసిన విషయమని ఆయన అన్నారు. ఇప్పటికే ఈ టాంకులు 1965లో పాకిస్తాన్‌కు అమ్మడం జరిగిందని, దాని పరిణామాలేమో మనకు తెలుసునని ఆయన అన్నారు. అంతేకాక ఈ టాంకులు 1965లో పాకిస్తాన్ పాలిట టాంకులన్నిటిలోకెల్లా మంచివని కూడా భావించిన సంస్థకు సరఫరా చేయలేదని ఆయన పేర్కొన్నారు.

1965 సెప్టెంబరు నుంచి అమెరికా, పాకిస్తాన్‌కు పెద్దగా సరఫరా నిలిపివేసింది. ఆ తర్వాత పాకిస్తాన్ ఆయుధాలన్నీ ప్రధానంగా చైనా నుంచి పొందింది. గతేడాది పాకిస్తాన్ సైన్యం పెరిగింది. ఇప్పుడు చాలకూడా నుంచి సరఫరా అవుతోంది. ప్రతి దేశానికు తమ రక్షణ అవసరాలన్నిటికీ ఇతరులపైనే ఆధారపడి వుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయుధాల సప్లయి విషయం ప్రధాన శ్రీ ఫఖర్ చెప్పారు.

యు. ఎస్. సహాయం ఆపివేయడం గురించి—ఇటీవల పాకిస్తాన్ సందర్శించిన ఆయన ఇప్పుడు ప్రధాన సహాయం అందడం లేదని, ఆయన చెప్పారు. అయితే ఆయుధాలు భారతకు వ్యతిరేకంగా ఉపయోగించబడవని ఆయన అన్నారు. గతంలో జరిగిన ఒప్పందాన్ని అమెరికా అమలుపరిచినందుకు సంతోషిస్తున్నామని, కాని ఇకపోతే మేమే సమకూర్చుకుంటామని ఆయన అన్నారు. అంతేకాక ఈ టాంకులు 1965లో పాకిస్తాన్ పాలిట టాంకులన్నిటిలోకెల్లా మంచివని భావించిన సంస్థకు సరఫరా చేయలేదని ఆయన అన్నారు.

1965 సెప్టెంబరు నుంచి అమెరికా, పాకిస్తాన్‌కు పెద్దగా సరఫరా నిలిపివేసింది. ఆ తర్వాత పాకిస్తాన్ ఆయుధాలన్నీ ప్రధానంగా చైనా నుంచి పొందింది. గతేడాది పాకిస్తాన్ సైన్యం పెరిగింది. ఇప్పుడు చాలకూడా నుంచి సరఫరా అవుతోంది. ప్రతి దేశానికు తమ రక్షణ అవసరాలన్నిటికీ ఇతరులపైనే ఆధారపడి వుండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయుధాల సప్లయి విషయం ప్రధాన శ్రీ ఫఖర్ చెప్పారు.

యు. ఎస్. సహాయం ఆపివేయడం గురించి—ఇటీవల పాకిస్తాన్ సందర్శించిన ఆయన ఇప్పుడు ప్రధాన సహాయం అందడం లేదని, ఆయన చెప్పారు. అయితే ఆయుధాలు భారతకు వ్యతిరేకంగా ఉపయోగించబడవని ఆయన అన్నారు. గతంలో జరిగిన ఒప్పందాన్ని అమెరికా అమలుపరిచినందుకు సంతోషిస్తున్నామని, కాని ఇకపోతే మేమే సమకూర్చుకుంటామని ఆయన అన్నారు. అంతేకాక ఈ టాంకులు 1965లో పాకిస్తాన్ పాలిట టాంకులన్నిటిలోకెల్లా మంచివని భావించిన సంస్థకు సరఫరా చేయలేదని ఆయన అన్నారు.

మైలవరం ప్రాంతం అభివృద్ధి

ముఖ్యమంత్రి హామీ

గొల్లపూడిలో జోషాని సరసింహారావు స్మారకాలకు ప్రారంభోత్సవం

గొల్లపూడి, మే 2 : గొల్లపూడిలో శ్రీ జోషాని నరసింహారావు తొలి ఉన్నత పాటశాల నూతన భవనాలను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు. రెండు లక్షల రూపాయల ఖర్చుతో ఈ భవనాల నిర్మాణానికి విరాళ మిచ్చిన శ్రీమతి నాగభూషణమ్మను ఆయన అభినందించారు.

మైలవరం నియోజక వర్గంలో ప్రజల ఇబ్బందులను గురించి స్థానిక శాసన సభ్యులు పేర్కొన్న అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ, నాగార్జునసాగర్ నీళ్లనీరు లందితే ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. రహదార్ల నిర్మాణానికి మార్గం ప్రస్తుతం డబ్బు లేదని, దీనికి సరి కొంత కాలం పట్టవచ్చునన్నారు. 20 లక్షల రూపాయిల ఖర్చుతో ఈ ప్రాంతానికి మంచి నీటి పథకం మంజూరు అయిందని హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు.

మే 25వ విజయవాడలో జరిగే సేద్యపు నీటి విషయాం మహాసభలో అంతా పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు. అక్కడ నీటి పారుదల విషయమై చర్చించి, నిర్ణయాలు తీసుకొనడానికి వీలు కలుగుతుందన్నారు. కృష్ణా జిల్లాలో సగం మెట్ట ప్రాంతం అన్న మాట నిజమేనని ఆయన అన్నారు.

విద్యామంత్రి ప్రసంగం

సైనికు లేబరేటరీ భవనాలకు శంకుస్థాపన చేసిన విద్యామంత్రి శ్రీ టి. వి. రాధాపులు మాట్లాడుతూ విద్యా సంస్థల అభివృద్ధి అన్నింటికన్న ముఖ్యమైనదని అన్నారు. ఈ ఆధునిక యుగంలో విజ్ఞాన శాస్త్రానికి ఎంతైనా ప్రాముఖ్యతకలదని, విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞాన సమార్జన చేయాలని ఉద్బోధించారు. మనం శాస్త్రీయ విజ్ఞానంలో ఇంకా ముందడుగు వేయాలని ఆయన అన్నారు. విద్యార్థులు విద్యార్జనతో పాటు, క్రమ శిక్షణ కూడా పాటించడం ఎంతైనా అవసరమని ఆయన హెచ్చరించారు. రెండు లక్షల రూపాయిల ఖర్చుతో ఈ పాటశాల భవనాన్ని నిర్మించిన శ్రీమతి పోసాని నాగభూషణమ్మ దాత్రత్వాన్ని ఆయన అభినందించారు.

సభకు అధ్యక్షత వహించిన సి. సి. సి. అధ్యక్షులు శ్రీ కాశాని వెంకటరత్నం మాట్లాడుతూ ఇది గ్రామీణులకు ఎంతో ఉపయోగపడని, దీనిని నిర్మించిన శ్రీమతి నాగభూషణమ్మ అభినందనీయురాలని అన్నారు.

ప్రారంభంలో కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సిద్ధముదేని కోటేశ్వరరావు పథకావిష్కరణ చేశారు.

గొల్లపూడి పంచాయితీ అధ్యక్షులు శ్రీ జోషాని కృష్ణమూర్తి, సంఘములను, పెద్దలను ఆహ్వానించారు. స్థానికపరం నియోజక వర్గం శాసన సభ్యులు శ్రీ చదలవాడ వెంకట్రావు స్వాగతోపన్యాసమిస్తూ, మైలవరం నియోజక వర్గం కరువారి సౌకర్యాలు వంటివి లేక చాలా వెనుకబడి ఉన్నదని, ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఇది మెట్ట ప్రాంతమని, నీటిపారుదల సౌకర్యాలు లేవని, వీటిని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ ప్రాంతానికి మంచినీటి సరఫరా పథకం మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

ఈ ఉన్నత పాటశాల సాలక వర్గం తరపున ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి, పి. సి. సి. అధ్యక్షునికి గొల్లపూడి పంచాయితీ అధ్యక్షులు సన్మాన పత్రాలు సమర్పించారు.

మిస్టా, ఇంజినీరింగ్ కాలేజీ టూరిజం అధ్యక్షులు ఒప్పందాన్ని అమెరికా అమలుపరిచినందుకు అమెరికా ఉపాధ్యక్ష మాడమ్ శ్రీ లేడి శ్రీ భగవర్ చెప్పారు. తాను స్వయం సేవక ఆయుధాలు భారతకు వ్యతిరేకంగా ఉపయోగించబడవని ఆయన అన్నారు. గతంలో జరిగిన ఒప్పందాన్ని అమెరికా అమలుపరిచినందుకు సంతోషిస్తున్నామని, కాని ఇకపోతే మేమే సమకూర్చుకుంటామని ఆయన అన్నారు. అంతేకాక ఈ టాంకులు 1965లో పాకిస్తాన్ పాలిట టాంకులన్నిటిలోకెల్లా మంచివని భావించిన సంస్థకు సరఫరా చేయలేదని ఆయన అన్నారు.

శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు సమాధానమిస్తూ, టాంకులు అమ్మకం ఆపివేయడం అనేది ఆలోచించవలసిన విషయమని ఆయన అన్నారు. ఇప్పటికే ఈ టాంకులు 1965లో పాకిస్తాన్‌కు అమ్మడం జరిగిందని, దాని పరిణామాలేమో మనకు తెలుసునని ఆయన అన్నారు. అంతేకాక ఈ టాంకులు 1965లో పాకిస్తాన్ పాలిట టాంకులన్నిటిలోకెల్లా మంచివని భావించిన సంస్థకు సరఫరా చేయలేదని ఆయన అన్నారు.

దానిని "వింత పానీయం" అని పిలుస్తారు/ అనీ, అనుచు

నిహ్స్
సుఖ పానీయము పొడుగు

ఇంటర్నేషనల్ ఫ్రూట్ ఫ్లేవర్స్ (సౌత్ ఇండియా) ఇండియా

జెంట్లు: రాజ్‌కోట్ ట్రేడింగ్ కం
4, బండర్ వీధి, మద్రాసు—1.

ప్లాస్టిక్ పరిశ్రమకు స్వాగతం



ఇంజక్షన్ మౌల్డర్, బ్లోయింగ్ ప్రెస్, మౌల్డింగ్ మెషీన్, స్టాంపింగ్ మెషీనులు వగైరాలు సిద్ధముగా నున్న స్టాకునుండి HMC విక్రయిస్తున్నారు. వాయిదాల పద్ధతి కూడా వీర్పాటు గలదు.

వివరాలకు Hindustan Machine Craft, 286, Linghi Chetty Street, Madras-1.

మేలిరకం "డస్ట్"
టీలలో సాటిలేనిది



లిప్టన్స్ హిమాలయన్
గోల్డెన్ డస్ట్ టీ

ఈ టీతో మీరు కమ్మని, చిక్కని బంగారు రాయగల టీ కప్పుల నిండి కప్పులు అతి త్వరలో తయారుచేయకలుగుదురు. ఈ పానీయమును మీరే త్రాగి చూడండి. ఆతిథులకుకూడా యివ్వండి. మీరు తప్పక సంతోషంతో వికసిస్తారు. అపుడు మీ ఆనందభరితులైన ఆతిథులుకూడాను. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ మేలిరకం టీలో విలువగా అద్వితీయమైనది.

LIPTON

'లిప్టన్స్ అంటే మంచి టీ'

LHGC & TEL

పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ యువతికి
పేరు సూచించు పోటీ

ఈ సంవత్సరములో ఉద్రేకమైన పోటీయిదే! ఆలోచించి చూడండి! మీకు మాత్రము ఒక హెరల్డ్ లేక లేంబ్రెట్టా బహుమానంగా లభిస్తే—ఆహా, మరేం కావాలి! ఇవే కాక 150 ఇతర బహుమానములు కూడ వున్నాయి. ఈ పోటీలో పాల్గొనుట ఎంత ప్రియమైన పని—నైగా. యీ పోటీ ఎంతో సులభమైనది మరియు ముచ్చటయైనది....డ్రీమ్‌ఫ్లవర్ వనితకు ఒక పేరు సూచించండి—మీకు నచ్చిన, అమెకు అనుగుణ్యమైన ఒక మంచి పేరు ఏ పేరు డ్రీమ్‌ఫ్లవర్ గర్లకు సరిపడుతుందో—కష్టనికలదా, మరు మరు పరిశీలనము అందము సమస్యాల్లో నుండు పేరు—యిప్పుడే ఎంచుకోండి... కర్వాత యీ వాక్యము పూర్తిచెయ్యండి నేనుపాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ వాడుటకు కారణమేమనగా....

మీ కూపనును ఇప్పుడే పంపండి!

• మీరు ఎన్ని కూపనులైనా పంపవచ్చును. కాని ప్రతి కూపనులోనూ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌యొక్క మీడియం లేక లార్జ్ సైజు డబ్బాయొక్క ఒక మూతను, లేక ఫ్యామిలీ సైజు డబ్బా (392 గ్రా) కొన్న దొరల. దానికి దుకాణదారుడు యిచ్చిన బిల్లును పంప వలెను.

• చిన్న బ్రో.పాండ్స్, జె. వాల్టర్ థాంప్సన్ సంస్థల ఉద్యోగులూ వారి అండదుండ లేక వారి కుటుంబములో నివసిస్తున్న వారందరూ యీ పోటీలో పాల్గొన వచ్చును.

• పోటీ నియమాలను ప్రత్యేక మఖిలన్ న్యాయనిర్ణేతలు పరీక్షించి తీర్పు యిచ్చెదరు. వారి నిర్ణయము తుది నిర్ణయము. దీనిమీద పుత్తర ప్రత్యుత్తరములు చేయరాదు. మొదటి రెండు బహుమానములు గెలిచే వారి పేర్లు పత్రికలలో ప్రకటింప బడరాదు. ఇతర 150 బహుమానములు గెలిచే వారికి అవార్డు ఉత్తరము ద్వారా తెలుపబడుతుంది.

• ఈ పాండ్స్ ఆస్థి దుకాణదారు వద్ద అడగవు కూపనులు లభించును.

ముగింపు తేదీ : 15 జులై 1968.

పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

—వరితో మెత్తటి మేలు రకం టాల్క్.

పోటీ పత్రము
పెద్ద అక్షరములలో వ్రాయండి

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్,
13, గనర్‌బో స్ట్రీట్. బొంబాయి.1

డ్రీమ్ ఫ్లవర్ వనితకు నేను సూచించే పేరు : .....

ఈ వాక్యమును పూర్తి చెయండి : నేను పాండ్స్ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌ను వాడుతున్నాను. ఎందుకంటే .....

నా పేరు : : .....

ఎడ్రెస్సు : : .....

..... తేదీ : .....

దుకాణ దారుయొక్క పేరు మరియు ఎడ్రెస్సు : .....

మరవ కండి : ప్రతి కూపనులోనూ డ్రీమ్ ఫ్లవర్ టాల్క్‌యొక్క మీడియం లేక లార్జ్ సైజు డబ్బాయొక్క ఒక మూతను, లేక ఫ్యామిలీ సైజు డబ్బా కొన్న బిల్లును పంప వలెను.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించ...)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna, at the Andhra Patrika Press Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad, Phone: Vijayawada 5667, 5226.

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. పంచమి 1968 సం. మే 3 శుక్రవారం
శుక్ర: పంచమి: ప. 8.43, ఆర్ద్ర ప. 10.1, వర్జ్యం: రా. 11.4 మొ. 12.48 వరకు.

1968 సం. మే 4 శనివారం
శని: షష్ఠి: ప. 10.15, పునర్వసు: ప. 12.7, వర్జ్యం: రా. 8.37 మొదలు 10.19 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకుం దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మవిధముల్ కెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కీలకనామ సం. వైశాఖ శు. పంచమి శుక్రవారం

సమిష్టి ప్రకటన

—:o:—

కొన్ని కొన్ని సమిష్టి ప్రకటనలు పరిశీలిస్తే ప్రపంచంలో కాలం స్తంభించి పోయిందా, ముందుకు సాగడం లేదా అని అనిపిస్తుంది. ముఖ్యంగా మన దేశానికి ఏ విదేశ ప్రముఖుడు వచ్చి, పర్యటించి, మంతనాలు జరిపి వెళ్ళిన సందర్భం వచ్చినా ఆ సందర్భాన్ని పురస్కరించుకొని వెలువడే సమిష్టి ప్రకటనలలో విధిగా విబంధ విధానం, శాంతియుత సహజీవనం, వివిధ రూపాల వలసతత్వ ఖండనం, మొదలైన అంశాలు వుంటాయి. ఇవి అన్నీ మంచి సిద్ధాంతాలు, పద్ధతులు కావచ్చు. కాని వాని ప్రయోజనాలనుగూర్చి చెప్పే బదులు వస్తునిష్ఠ సమీక్షగా, ఆత్మనిష్ఠ పరామర్శ జరుగుతూ ఉండటం పరిపాటి అయిపోయింది.

నిజం ఆలోచిస్తే ఇప్పుడు విబంధ విధానం ప్రయోజనం ఏమిటి? ఎంతవరకు? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పగలవారు లేరు. ఈ విబంధ విధానం ఎవరిపట్ల? అగ్రతర రాజ్యాల పట్లనైతే, ఆ రెండు రాజ్యాల పద్ధతులలో, విధానంలో వస్తూ ఉన్న మార్పుల దృష్ట్యా ఈ విబంధాదిక విధానాలలోగూడా మార్పులు రావలసి ఉంటుంది. రష్యా, అమెరికాలు కొన్ని ప్రధాన విషయాలకు దూరంగా ఉంటున్నా, మరికొన్ని ప్రధాన విషయాలకు సన్నిహితంగా ఉంటున్నాయి. ఇందుకు విబంధ రాజ్యాల విధానాలు కారణం అని ఎవ్వరూ అనరు. అటువంటి సందర్భంలో ఈ వచ్చిన మార్పు దృష్ట్యా విబంధ విధానంలోగూడా మార్పు రావలసి ఉంటుంది; వస్తుంది. విచిత్రం ఏమిటంటే, ఆ విధానంలో ఆ మార్పు మనకు తెలియకుండానే మనం అనుకోకుండానే దాని అంతట అదే పరిస్థితుల ఉత్పత్తిని బట్టి మారుతుంది.

ఇప్పుడు మార్షల్ టిటో విబంధ రాజ్య అధినాయక సమావేశం ఏర్పాటు చెయ్యాలన్న ప్రతిపాదనే ఉన్నది. ఈ ప్రతిపాదనను విబంధ రాజ్యాలన్నీ అంత ఉత్సాహంతో ఎందుకు బలపరచడం లేదు? పూర్వం అయితే అటువంటి సభలు అనుకున్న మరుక్షణంలో జరుగుతూ ఉండేవి. కాని కైరోలో ఆ తరువాత యుగోస్లావియాలో జరిగిన విబంధ అధినాయకి సభల అనంతరం ఈ రకం సభల ప్రతిపాదనలను ఎవ్వరూ అంత ఇష్టంతో, ఉత్సాహంతో ఆమోదించడం లేదు. ఇప్పుడు ప్రధాని శ్రీమతి గాంధీ, చక్రవర్తి హెయిలిసెలాసి కూడా మార్షల్ టిటో ఈ ప్రతిపాదనను సూత్రప్రాయంగా మాత్రమే అంగీకరించామంటున్నారు ఈ ఒక్క ఉదాహరణాన్ని బట్టి విబంధ విధానంలో కాలంమీద వచ్చిన మార్పు ఏమో విదితం అవుతుంది.

ప్రపంచంలో ప్రతి రాజ్యమున్నూ స్వప్రయోజనాన్ని బట్టి తన విధానాలను నిర్ణయించుకొంటుంది. చరిత్రలో ఒకానొక పరిస్థితిలో కొన్ని రాజ్యాల స్వప్రయోజనాలలో సాధారణ్యతసమకూడి రావచ్చు. మామూలుగా ఎప్పుడూ అట్టి సాధారణ్యతి చాలా రాజ్యాల మధ్య స్థూలంగా ఉంటూనే ఉంటుంది. పెద్దగా విరోధం చేస్తున్న రాజ్యాల మధ్యకూడా అటువంటి ప్రాధాన్యతి ఉండవచ్చు. ఆ రాజ్యాలు బలవత్తరమైన వైతే వానిమాట చెల్లుతుంది. లేకపోతే లేదు. ఇప్పుడు విబంధ రాజ్యాలు తన్నాయంటే అవి సంఖ్యచేత ఎక్కువగా వున్నట్లు కనిపిస్తున్నా శక్తిచేత' ఆర్థిక బలంచేత అధిక సామర్థ్యం కలవి కాకపోవడంవలన వాని విధానాలకు వ్యాప్తి కలగడం లేదు. అంతేగాక విబంధ విధానం అన్నది విబంధ రాజ్యవద్ధతి అన్నది ఏకాకీరమైనదిగా ఉండటం లేదు; సహజంగా ఉండదు. ఇప్పట వేరువేరు స్వప్రయోజనాలకు సమస్వయాన్ని సాధించవలసి వస్తున్నది. అది కొంత కష్టమైన పని. ఇందుకు గూడా ఈ రాజ్యాలన్నీ ఇంకా వర్తమాన దేశాలు మాత్రమే అయివుండి, ఆర్థికంగా సంపన్నం అయినవి కాకపోవడం ఒక కారణంగా చెప్పుకోవచ్చు.

అందువల్ల ఈ విబంధ రాజ్యాలకు లేక తృతీయ రాజ్యాలు ముందు ఆర్థికంగా బలపడాలి. ఇప్పుడు ఇథియోపియా చక్రవర్తి శ్రీ హెయిలీసెలాసీ, ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ సమిష్టి ప్రకటనలో ఈ రకమైన ఆర్థిక విషయాలు గూడా ప్రస్తావించబడినాయి. ఇది ముదావహమైన విషయం. ఇప్పటికే ఈ ఉభయ దేశాలమధ్యను ఆర్థిక, వ్యాపార సంబంధాలు బలపడుతూ ఉన్నాయి. ఇప్పుడు చక్రవర్తి పర్యటనం వలన అవి ఇంకా ఎక్కువగా బలపడగల నావకాశం కనిపిస్తున్నది. ఢిల్లీలో తాము సాగించిన మంతనాలు సంతృప్తికరంగా ఉన్నట్లు చక్రవర్తి హెయిలీ సెలాసీ పేర్కొన్నారు. ఆర్థిక, సాంకేతిక సంబంధాలను వైజ్ఞానిక సంబంధాలను పెంపొందించుకోవడానికి కూడా ఈ రెండు రాజ్యాలు ఉద్యమిస్తున్నాయి తృతీయప్రపంచం రాజ్యాలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు చాలావరకు ఒక్క విధంగానే ఉండటం ఉండిగనుక, ఈ సమస్యల పరిష్కారంలో ఈ రాజ్యాలు సమిష్టి ఆలోచనలతో వ్యవహరించగలిగితే అప్పుడు అందరికీ మేలు జరుగుతుంది. అందుకు అవసరమైన పూనిక కొంతవరకు ఈ సమిష్టి ప్రకటనలో గోచరిస్తున్నది.

కంచికచర్ల హత్యకేసు

ప్రాసిక్యూషన్ సాక్షుల కథనం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

గన్నవరం, మే 1 : కంచికచర్ల గ్రామములో హరిజన యువకుని నటీవదహనంచేసిన నేరవిచారణ ఈరోజు ఇక్కడ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎస్.వి. సుబ్బయ్యశాస్త్రి ప్రారంభించారు. ఈ రోజు ఆఖరు అయేసరికి ప్రాసిక్యూషను తరపున ముగ్గురి సాక్ష్యం విచారణ పూర్తయింది. వీరంతా ఆ సంఘటనను స్వయముగా చూచామని తమ సాక్ష్యంలో పేర్కొన్నారు.

ప్రాసిక్యూషను తరపున ఎ.పి.పి. గ్రేడు 1 శ్రీ కె.వి. రాఘవయ్య (బందరు) వాదించారు. వారికి నందిగామ ఇనస్పెక్టర్ శ్రీ ఎల్. పాండురంగారావు సహాయం చేశారు. మొదటి ఇద్దరు ముద్దాయిలకు శ్రీ వెలిగేటి రామయ్య, కె.ఎస్. రామారావుగారలు వాదించారు. 3వ ముద్దాయి తరపున శ్రీ సూరపనేని సేతుమాధవరావు వాదించారు. 4, 5, 6, 7 ముద్దాయిలకు గుడివాడ న్యాయవాది శ్రీ దిట్టకవి సత్యనారాయణ వాదించారు.

ప్రాసిక్యూషన్ తరపున మొదటి సాక్షి అతి ముఖ్యమైన సాక్షి కూడా—శ్రీ షేక్ మస్తాన్ సాక్ష్యం కథనం :

"నాది ఇస్తంగ్రామం. నత్తెనపల్లి తాలూకా, గుంటూరుజిల్లా. తండ్రిపేరు షేక్ నన్నే సాహెబ్. వయస్సు 25 సంవత్సరాలు. పొలం పని, దొర పొగాకు బ్యారన్‌వద్ద ఫైర్‌మెన్ పనిచేస్తాను.

పోయిన సంవత్సరం సంక్రాంతికి ముందు కంచికచర్ల వచ్చి శ్రీ గద్దె వీరనాగయ్య పొగాకు బ్యారన్‌లో ఫైర్‌మెన్‌గా రెండు నెలలు పని చేశాను. ఈ సంవత్సరంకూడా సంక్రాంతికి ముందు వచ్చి అదే బ్యారన్‌లో ఫైర్‌మెన్‌గా పని చేస్తున్నాను. అక్కడ రెండు నెలలు పనిచేశాను. కంచికచర్లలో హరిజన బాలుని తగులబెట్టటం నాకు తెలుసు. ఇప్పటికి రెండు నెలలు పైచిలుకు అయింది అది జరిగి. జరిగింది శనివారంనాడు. ఇంగ్లీషు తేదీ చెప్పలేను. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు డ్యూటీ ఎక్కాను. జాన్ అనే ఎరో ఫైర్‌మెన్‌కూడా పనిలో ఉన్నాడు. ఒక్కొక్కరికి 6 గంటలు డ్యూటీ. నీవ్వు ప్రకారము పనిచేస్తాము. మధ్యాహ్నం 2 గంటలకు జాన్ డ్యూటీ అయిపోయి నేను డ్యూటీలో ప్రవేశించాను. గంట గంటన్నర తరువాత ఒక 20 సంవత్సరాల కుర్రవానిని చేతులు వెనక్కు నులకతాడుతో కట్టి తీసుకువచ్చారు. నన్నపనేని వెంకటేశ్వరరావు (1వ ముద్దాయి), నన్నపనేని ఆదెమ్మ (2వ ముద్దాయి), బందారుపల్లి వెంకటేశ్వరరావు (3వ ముద్దాయి), గద్దె కోటేశ్వరరావు (4వ ముద్దాయి), గద్దె నరసింహారావు (5వ ముద్దాయి) జొన్నలగడ్డ చిన్న (6వ ముద్దాయి), జొన్నల గడ్డ మధుసూదనరావు (7వ ముద్దాయి), వీరంతా కలసి ఆ హరిజన బాలుని చేతులు వెనక్కు కట్టేసి తీసుకువచ్చారు. (ముద్దాయిలందరిని గుర్తుపట్టి వేలుపెట్టి చూపించారు). పొగాకు గ్రేడుచేసే వందిరి దగ్గరకు తెచ్చారు. నేను పనిచేసే బ్యారన్‌కు తూర్పుగా 10 గజాల దూరంలో ఈ వందిరి ఉంది. వందిరిలోకి తెచ్చారు. "వీరనాగయ్యగారుఉన్నారా" ? అని అంటూ వందిరిలోకి తీసుకువెళ్లారు.

"లేరు. బెజవాడ వెళ్లారు" అని నేను బదులు చెప్పాను. వందిరి దగ్గరకు తీసుకువెళ్లి వందిరి వేయటానికి పాతిన నర్వే కడ్డీ దగ్గరకు తీసుకునివెళ్లారు. నన్నపనేని ఆదెమ్మ (2వ ముద్దాయి) వందిరిలో ఉన్న కర్రతో కొట్టింది. "చెంబులు దొంగిలించినవి ఎక్కడ పెట్టావు. ఇంకా ఏ ఏ దొంగతనాలు చేశావు" అంటూ కొట్టింది. "ఇంతే నేను చేసింది. ఇంకా ఏమీ చేయలేదు" అని ఆ హరిజన బాలుడు సమాధానం చెప్పాడు. జొన్నలగడ్డ మధుసూదనరావు (7వ ముద్దాయి) నన్నపనేని వెంకటేశ్వరరావు (1వ ముద్దాయి)తో అతన్ని కట్టెయి అన్నాడు. అతన్ని కట్టివేసిన తాడు కొంత విప్పి 1వ ముద్దాయి నన్నపనేని వెంకటేశ్వరరావు వెనక్కు స్తంభానికి కట్టివేశారు. మిగతా తాడును స్తంభానికి కట్టివేశారు. స్తంభానికి అతని నీవు ఉండేట్టు కట్టివేశారు. 1వ ముద్దాయి నన్నపనేని వెంకటేశ్వరరావు వందిరిలోని మరో కర్రతో అతన్ని కొట్టాడు. తరువాత 3వ ముద్దాయి బండారుపల్లి వెంకటేశ్వరరావు చేతితో మెడమీద కొట్టాడు. "ఇంకా ఏమి చేశావు చెప్పరా లంజకొడకా" అంటూ తిడుతూ కొట్టాడు. 4వ ముద్దాయి గద్దె కోటేశ్వరరావుకూడా అలాగే తిడుతూ చేతితో కొట్టాడు. అలా తిడుతూ ఒక గంటసేపు కొట్టారు. "ఇదే చేసిన నేరం. ఇంకేమీ చేయలేదు" అని అతడు జవాబు చెప్పాడు. అప్పుడు 5వ ముద్దాయి గద్దె నరసింహారావు "ఇలా చెప్పడురా. నిప్పు అంటిస్తేగాని చెప్పడురా" అన్నాడు. 3వ ముద్దాయి బండారుపల్లి వెంకటేశ్వరరావు నిప్పువుల్లు వెలిగించి చొక్కాకు వెలిగించబోయాడు. కాని గాలికి ఆరిపోయింది. "కిరసనాయిలు పోసి తగలేస్తాను, చెప్పరా" అని 3వ ముద్దాయి బండారుపల్లి వెంకటేశ్వరరావు బెదరించారు. వందిటిలో 5 లేక 6 కాయలు పట్టే కిరసనాయిలు డబ్బా ఉంది. ఆ డబ్బా తెచ్చి 6వ ముద్దాయి జొన్నలగడ్డ చిన్న అతని గుడ్డలు చొక్కామీద వాతీవద్ద పోశాడు. 3వ ముద్దాయి బండారుపల్లి వెంకటేశ్వరరావు నిప్పువుల్లు గీచి అంటించాడు. వెంటనే మంటలు లేచాయి. "వో అమ్మో" "వో నాయనో" అంటూ అతడు కేకలు వేశాడు. అప్పుడు 3వ ముద్దాయి బండారుపల్లి వెంకటేశ్వరరావు మంటలు ఆర్పటానికి ప్రయత్నించాడు. అందుకు అతని గుడ్డలు లాగాడు. కాని మంటలు చల్లారలేదు. గుడ్డలు రాలేదు. ముద్దాయి చేతులు కాలాయి. నేను బొగ్గు కాలిన బూడిద చావల్‌తో అతనిపై రెండు పర్యాయాలు పోశాను. కాని మంటలు ఆరలేదు. అతని కేకలు విని దగ్గరలో ఉన్న ఈస్టు ఇండియా పొగాకు కంపెనీ కూలీలు సుమారు 100 మంది అక్కడికి వచ్చారు. ఇంతలో బట్టలు కాలిపోయాయి. కట్టిన తాడుకూడా కాలిపోయింది. విడుదల అయిపోయాడు. కాని అంగమొల (మొండెమొల)తో ఉన్నాడు. నా పైపంచ అతనికి ఇచ్చాను. అతడు మొలకు కట్టుకుని తూర్పుగా పరుగెత్తుకుపోయాడు. 2వ ముద్దాయి నన్నపనేని ఆదెమ్మ కాలిపోయిన బూడిద అంతా శుభ్రంచేసి రెండు ఇత్తడి చెంబులు, ఒక ఇత్తడి గ్లాసు తీసుకుని వెళ్లిపోయింది. మిగతా ముద్దాయిలు కూడా వెళ్లిపోయారు. నన్ను ఆ రాత్రి 8గంటలప్పుడు భోంచేసి పడుకుని ఉండగా కంచికచర్ల సబ్ ఇన్‌స్పెక్టర్ వచ్చి విచారించారు. అతన్ని కట్టివేసిన వందిరి కడ్డీకూడా అక్కడక్కడ కొంచెం కాలి నల్ల మసిపేసింది. (ఆ కడ్డీని చూపించగా గుర్తుపట్టాడు). కాలిన గుర్తులు ఆ కడ్డీపై కనిపిస్తున్నాయని. చనిపోయిన కుర్రవానిని అంతకుముందు నాకు తెలియదు. అతనిది పరిటాల గ్రామం అని, అతను మాదిగ కోటేసు అని మరుసటిరోజు నాకు తెలిసింది. పరిటాలకు కంచికచర్లకు మైలున్నర దూరం. ఇది జరిగిన 10 రోజుల తర్వాత విజయవాడలో మేజిస్ట్రేట్‌వద్ద వాఙ్మూలం ఇచ్చాను. ఈ సంఘటన జరిగిన తర్వాత 10 రోజులు ఆ బ్యారన్‌లో పనిచేసి మా వూరు వెళ్లిపోయాను. ముద్దాయిలనందరిని ఈ సంఘటన జరగక ముందే నాకు తెలుసు. 1వ ముద్దాయి నన్నపనేని వెంకటేశ్వరరావు, రెండవ ముద్దాయి నన్నపనేని ఆదెమ్మ కొడుకు. 4వ ముద్దాయి గద్దె కోటేశ్వరరావు. 5వ ముద్దాయి గద్దె నరసింహారావు అన్నదమ్ములు. గద్దె వీరనాగయ్య అనగా నేనుపనిచేసే వీర నాగయ్య వీరికి అన్న అవుతాడు. 6వ ముద్దాయి జొన్నలగడ్డ చిన్న, 7వ ముద్దాయి జొన్నలగడ్డ మధుసూదనరావు అన్నదమ్ములు. వీరిద్దరు వీరనాగయ్య మేనల్లుళ్లు.

మొదటి ఇద్దరు ముద్దాయిల తరపు న్యాయవాది శ్రీ వి. రామయ్య ప్రాసువరీక్ష చేశారు.

ప్రశ్న: కంచికచర్లలో ఎక్కడ భోజనం చేస్తావు.

జవాబు : బ్యారన్ దగ్గరే వంటచేసుకుని భోంచేస్తాను.

ప్రశ్న : కంచికచర్లలో నీకెవ్వరు బంధువులు లేరా ?

జవాబు : లేరు.

ప్రశ్న : పనిచేస్తున్న రోజులలో వాళ్లింటికి వెళ్లవలసిన అవసరము లేదు.

జవాబు : కూరగాయలు తెచ్చుకునేందుకు వెళ్తాను.

ప్రశ్న : అంతకుతప్ప వూళ్లోకి వెళ్లాల్సిన పనిలేదు.

జవాబు : లేదు.

ప్రశ్న : కూరగాయలకు రోజూ వెళ్తావా ?

జవాబు : రోజూ వెళ్తాను.

ప్రశ్న : కంచికచర్లలో పరిచయస్తులు ఎవ్వరూ లేరా

జవాబు : లేరు.

ప్రశ్న : బ్యారన్‌కు, పోలీసుస్టేషనుకు ఎంత దూరం ఉంటుంది ?

జవాబు : ఒక ఫర్లాంగు ఉంటుంది.

ప్రశ్న : కొటుతూ ఉంటే పోలీసుస్టేషన్‌లో రిపోర్టు చేశావా ?

జవాబు : లేదు.

ప్రశ్న : తగలబెట్టిన తరువాతనైనా చేశావా?

జవాబు : లేదు.

ప్రశ్న : వూళ్లో ఎవరికీకూడా చెప్పలేదా ?

జవాబు : లేదు.

ప్రశ్న : కొడుతున్నప్పుడుగాని, తగులపెడుతున్నప్పుడుగాని ఏమీ అడ్డు పోలేదా ?

జవాబు : లేదు.

ప్రశ్న: కొట్టవద్దనిగాని తగలపెట్టవద్దనిగాని ఏమీఅనలేదు.

జవాబు: లేదు.

ప్రశ్న : అదెమ్మ శుభ్రంచేసి బూడిద తీసుకువెళ్లిందని నీవు విజయవాడమేజిస్ట్రేట్ ముందు చెప్పలేదు.

జవాబు : చెప్పాను.

ప్రశ్న: మేజిస్ట్రేటుగారు నీవు చెప్పింది చదివి వినిపించారుగా ?

జవాబు : వినిపించారు.

ప్రశ్న : అందులో ఉందా?

జవాబు : ఉంది.

ప్రశ్న : పోలీసువారు ఆ వాఙ్మూలాన్ని చదివి వినిపించలేదు.

జవాబు : లేదు.

ప్రశ్న : నన్నపనేని వెంకటేశ్వరరావు, నన్నపనేని ఆదెమ్మ తల్లికొడుకులని ఎలా తెలుసు ?

జవాబు : నాకు తెలుసు

ప్రశ్న : వెంకటేశ్వరరావు ఇల్లు బ్యారన్‌కు ఎంత దూరం ?

జవాబు : సుమారు ఒక ఫర్లాంగు.

ప్రశ్న : 2 గంటలకు డ్యూటీకి ఎక్కినట్లు మస్తరు లేదు. ఆ టెండెన్సు రిజిస్టరులో ఎంట్రీ లేదు.

జవాబు : నాకు అసలు మస్తరు లేదు.

3వ ముద్దాయి తరపున వాదిస్తున్న న్యాయవాది శ్రీ సూరపనేని మధుసూదనరావు ఈ విధంగా క్రాసువరీక్ష చేశారు.

ప్రశ్న : అప్పటినుండి నీవు ఇంటికే వెళ్లలేదు.

జవాబు : అబద్ధం

ప్రశ్న : 3వ ముద్దాయి బందడాపల్లి వెంకటేశ్వరరావుకు ఇతర ముద్దాయిలకు సంబంధం నీకు తెలియదుకదా

జవాబు : తెలియదు.

ప్రశ్న : ఆ రోజు అతను అగ్గిపుల్ల గీయటం గాని, తగులబెట్టటంగాని జరుగలేదా.

జవాబు : నేను చూచాను.

4, 5, 6, 7 ముద్దాయిల తరపున వాదిస్తున్న న్యాయవాది శ్రీ దిట్టకవి సత్యనారాయణ ఈ విధంగా క్రాసువరీక్ష చేశారు.

ప్రశ్న: నీ గ్రామం గుంటూరుకు ఎంత దూరంలో ఉంది.

జవాబు : ఒక అమడ (8 మైళ్లు)

ప్రశ్న : నిరుడు సంవత్సరం వీరనాగయ్యవద్ద పని చేసినట్లు వ్రతపూర్వకమైన దాఖలా ఏమైనా ఉన్నదా ?

జవాబు : లేదు

ప్రశ్న : నీ మాటే ఆధారం అన్నమాట.

జవాబు: అవును. అంతే.

ప్రశ్న : జాన్‌కూడా అక్కడే ఉంటాడా ?

జవాబు : అవును.

ప్రశ్న : నీకు, జాన్‌కు మస్తరు అంటూలేదా.

జవాబు : లేదు.

ప్రశ్న : పనిచేసే మిగతా వారందరికి మస్తరు ఉందా ?

జవాబు : ఉంది.

ప్రశ్న : ఇంగ్లీషు తారీఖులు తెలుసా ?

జవాబు : తెలియవు

ప్రశ్న: పోలీసువారు అడిగినప్పుడు 22.4.68న జరిగింది అని చెప్పావా ?:

జవాబు : చెప్పాను

ప్రశ్న : తారీఖు ఎలా చెప్పావు?

జవాబు : అక్కడ అనుకుంటుంటే చెప్పాను.

ప్రశ్న : రెండవ నెల అని అరనైనెనిమిదవ సంవత్సరం అనికూడా చెప్పావు?

జవాబు : అనుకుంటుంటే చెప్పాను.

ప్రశ్న : ఎవరు అనుకున్నారు? ఎందుకు అనుకున్నారు?

జవాబు : చెప్పలేను

ప్రశ్న : ఎప్పుడు అనుకున్నారు?

జవాబు : జరగంగానే 5 గంటలప్పుడు అనుకున్నారు.

ప్రశ్న : విజయవాడ మేజిస్ట్రేటు ముందు హరిజన బాలుని కట్టేసి తీసుకుని వచ్చినవారి పేర్లలో 5వ ముద్దాయి గద్దె నరసింహారావు పేరు చెప్పలేదు రికార్డులో మొదట్లో లేదు. తరువాత ఉంది)

ప్రశ్న : నులక తాడు అన్నావు.

జవాబు : పేనిన పురికొన తాడు

ప్రశ్న : వీరనాగయ్య బ్యారన్‌లో విద్యుద్దీపాలు ఉన్నాయా.

జవాబు : అవును

ప్రశ్న : వందిరిలోకూడా ఉన్నాయా ?

జవాబు : ఉన్నాయి.

ప్రశ్న : పై పంచ ఇచ్చానన్నావు. ఆ పై పంచ పోలీసులు నీకు చూపి ఇదేనా అని అడిగారా ?

జవాబు : ఆ పై పంచ మళ్లీ నేను చూడలేదు.

ప్రశ్న : నేరం జరక్క పూర్వమే వారిని నీకు తెలుసునని, బంధుత్వంకూడా చెప్పటం ఇదే మొదటిసారా.

జవాబు : అవును

ప్రశ్న : ముఖం ఏమైనా కాలిందా ?

జవాబు : కాలింది.

ప్రశ్న : ఎంత దూరంనుండి చూచావు ?

జవాబు : 15 గజాల దూరంనుండి.

ప్రశ్న : వందిరి తాటాకు వందిరేకదా !

జవాబు : అవును

ప్రశ్న : ఎత్తు 6 లేక 7 అడుగులు ఉంటుంది

జవాబు : అవును

ప్రశ్న : విజయవాడ, హైదరాబాద్ రోడ్డుకు వీరనాగయ్య వందిరి ఎంత దూరం ఉంటుంది?

జవాబు : 50 లేక 60 గజాలు ఉంటుంది.

ప్రశ్న : పొగాకు కంపెనీలన్నీ ఆ రోడ్డుమీదనే ఉన్నాయా ?

జవాబు : అవును- తూర్పునుండి పడమరగా రోడ్డు పొడుగునా ఉన్నాయి .

ప్రశ్న : ఆ రోజులలో రోడ్డు వెంట జనం క్రిక్కిరిసి ఉంటారు కదా !

జవాబు : అవును

ప్రశ్న : ఈస్టిండియా కంపెనీకి ఈ వందిరికి ఎంత దూరం ?

జవాబు : 20 గజాలు

ప్రశ్న : పొగాకు కొనేవారుకూడా వందలాదిగా వస్తారా ?

జవాబు : అవును.

ప్రశ్న : ఒక్కొక్క బ్యారన్‌లో పనిచేసే వారు 50 లేక 60 మంది దాకా ఉంటారా ?

జవాబు : ఉంటారు.

ప్రశ్న : నేలకూడా ఏమైనా కాలిందా ?

జవాబు : లేదు.

ప్రశ్న : సబ్ ఇన్‌స్పెక్టరుగారు ఆ రోజు వచ్చి నిన్ను విచారించింది అబద్ధం.

జవాబు : లేదు నిజమే

ప్రశ్న : ఎన్ని గంటలకు

జవాబు : రాత్రి 8 గంటలప్పుడు

ప్రశ్న : ఎక్కడ ? బ్యారన్‌వద్దనా

జవాబు: అవును.

ప్రశ్న : నీతోపాటు ఇంకా ఎవరినైనా విచారించారా ?

జవాబు : నాకు తెలియదు

ప్రశ్న : కాలిన స్తంభం విషయం పోలీసులు నిన్ను అడగలేదు. నువ్వే వారికి చూపించావా.

జవాబు : అవును

ప్రశ్న : పోలీసులు కిరసిన్ డబ్బా తీసుకున్నారా?

జవాబు : తీసుకోలేదు. అక్కడ కనిపించ లేదు.

ప్రశ్న : స్తంభాన్ని అప్పుడే తీసుకు వెళ్లారు.

జవాబు : అవును

ప్రశ్న : కిరసిన్ డబ్బా ఏమైందని అడిగారా?

జవాబు : లేదు.

ఇంతటితో ముద్దాయిల తరపున వాదిస్తున్న న్యాయవాదుల క్రాసువరీక్ష అయింది. తరువాత ప్రాసిక్యూటర్ ఈ సాక్షిని తిరిగి విచారించారు.

ప్రశ్న : మస్తరు లేకపోవటానికి కారణం ఏమైనా ఉందా ?

జవాబు : పెద్ద మనుష్యులుగా ఉంటామని మాకు మస్తరులేదు. నమ్మకంవల్లనే.

ప్రశ్న : జీతం ఎలా ఇస్తారు ? నెలకా ? వారానికా ? లేక రోజుకా ?

జవాబు : నెలకు 100 రూపాయలు.

ఇంతటితో ప్రాసిక్యూషన్ తరపున మొదటి సాక్షి విచారణ ముగిసింది.

ఈ విచారణకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి చాలామంది జనం వచ్చారు. హరిజనులు అంతగా వచ్చినట్లు లేదు. వార్తలు సంపటానికి అమెరికన్ పత్రికల విలేఖరులు ఢిల్లీనుండి కూడా వచ్చారు. అందులో ఇద్దరు తెల్లవారున్నారు.

తరువాత ప్రాసిక్యూషన్ తరపున కంచికచర్ల వాస్తవ్యులు లారీ డ్రయివరు దేవిరెడ్డి పుల్లయ్య, నందిగామతాలూకా గొట్టిముక్కుల గ్రామవాస్తవ్యులు మొక్కపాటి లక్ష్మీనారాయణ వ్యవసాయం, కూలీ పనిచేస్తాడు) సాక్ష్యం పూర్తయింది. రెండవ సాక్షి దేవిరెడ్డి పుల్లయ్య సాక్ష్యంలో ఆదెమ్మ,మొదటిముద్దాయి తండ్రి భార్యాభర్తలుగా నివసిస్తారు. ఆమె మొదటి ముద్దాయి సహజ తల్లికాదు అని సాక్ష్యం ఇచ్చారు. తాను కాపు కులస్తుడనని, గత పంచాయతీ ఎన్నికలలో పోటీచేసి వోడిపోయానని సాక్ష్యంలో తెలియజేశారు. ఆ గ్రామంలో కమ్మవారు, కాపులు సమానంగానే ఉంటారని, ఎన్నికలలో నలుగురు కాపులు, 7 గురు కమ్మవారు గెలిచారు అన్నారు.

6వ ముద్దాయి పందిరిలో ఉన్న 5 లీటర్ల కిరసిన్ టిన్ను తెచ్చి తలమీదుగా కిరసనాయిలు పోశాడని, ఇంకా కొంత మిగిలితే దాన్ని మూడవ ముద్దాయి పోశాడని చెప్పారు.

3వ సాక్షి మొక్కపాటి లక్ష్మీనారాయణ తన సాక్ష్యంలో రెండవ ముద్దాయి ఆదెమ్మ హరిజన బాలునికొట్టలేదు.నా చెంబులు,గ్లాసు దొరికింది కదా ? ఇంకా ఏమైనా దొంగిలించాడేమో అడగండి. చెప్పకుంటే పోలీసులకు అప్పగించండి. నారో చూస్తారు అని చెప్పి వెళ్లిపోయింది అని సాక్ష్యం చెప్పాడు.

పోలీసు వాఙ్మూలంలోనూ, మేజిస్ట్రేట్ వాఙ్మూలంలోనూ,కాల్చకముందు ఆదెమ్మవెళ్లిపోయిందని చెప్పలేదు. ఇక్కడ మొదటిసారిగా చెబుతున్నారు. ఈ సాక్షి ఆదెమ్మ వైపు తిరిగిపోయినట్లున్నాడు కాబట్టి ఈ విషయంలో ఈ సాక్షిని క్రాసు పరీక్ష చేసేందుకు ప్రాసిక్యూటర్ కోర్టువారి అనుమతి కోరారు. 164 క్రింద 145 సెక్షనుకు లోబడి క్రాసు పరీక్ష చేయనలసిందేగాని మరో విధంగా తెలులేదని, దాని ప్రకారం ఇదివరలో ఒక తీర్పు చెప్పి, తరువాత దాని ఖండన జరిగి ఉన్నదే తప్ప ప్రాసిక్యూషన్ క్రాసువరీక్ష చేయటానికి వీలులేదు అని మొదటి రెండు ముద్దాయిల న్యాయవాది వాదించారు. అంతకు ముందు చదివిదనా ఉన్నారని చెప్పకపోయినా, అప్పుడు మధ్యలో వెళ్లిపోయిందని చెప్పటం వల్ల దాని ఖండన అవుతుందని వాదించారు. అందుకు కోర్టు అంగీకరించింది.

మేలిరకం వస్త్రాలపై కంట్రోలు రద్దు

కంట్రోలు వస్త్రాలపై ఎక్స్‌మిల్లుధర పెంపు: రాజ్యసభలో దినేష్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 1 :

కొన్నిరకాల మేలిరకం వస్త్రాల వుత్పత్తిపై కంట్రోలు తొలగించినట్లు, కంట్రోలు వస్త్రాల ఎక్స్‌మిల్లు ధరలను రెండు శాతం హెచ్చించినట్లు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు. ఇవి రేపటినుండి అమలులోకి వస్తాయి.

పై వర్గాల వలన వస్త్ర పరిశ్రమపై యిప్పుడున్న 40 శాతం కంట్రోలు 25 శాతానికి తగ్గుతుందని కేంద్ర వాణిజ్య మంత్రి పేర్కొన్నారు.

వస్త్రాలధరలు పెంచాలనీ, మిల్లులను ఆధునికం చేయటానికి కేంద్రప్రభుత్వం సహాయం చేయాలని జవులిపరిశ్రమ కోరిన కోర్కెననుసరించి కేంద్రప్రభుత్వం పై నిర్ణయాలు చేసింది.

ఎక్స్—మిల్లుధరను పెంచటంవలన ఆ భారం వినిమయ దారునిపై పడకుండా చేయటానికై ఎక్సైజు సుంకాలలో కొంత సర్దుబాట్లు చేసినట్లు కూడా కేంద్ర వాణిజ్య మంత్రి పేర్కొన్నారు.

మధ్యరకం, ముతకరకాల దోవతులు, చీరలు లాంగ్‌క్లాత్‌షర్టింగ్ వస్త్రాలపై మాత్రం యిప్పుడున్న కంట్రోలు కొనసాగుతుంది.

నిర్ణీతమైన 25 శాతం కంటే అధికంగా ఉత్పత్తిచేసి మార్కెటుకు పంపిన కర్మాగారాలకు ఆర్థిక సహాయం చేయటం జరుగుతుందని కూడా ప్రభుత్వం ప్రకటించింది. నిర్ణీతమైన మేరకు వుత్పత్తి చేయని కర్మాగారాలు చదరపు మీటర్‌కు అరుపైసల చొప్పున ఒకనిధికి ధనం చెల్లించవలసి వుంటుంది.

—:o:—

జకర్తా నౌకపై శాంతి చర్చలు

ఇండోనీషియా సూచన: అమెరికా ఆమోదం

వాషింగ్టన్, మే 1: అమెరికా, ఉత్తర వియత్నాం దేశాల మధ్య జరుగనున్న వియత్నాం శాంతి చర్చలు ఇండోనీషియా నౌకపై జరుగాలని జకర్తా చేసిన సూచనను అమెరికా నేడు ఆమోదించింది.

ఇండోనీషియా విదేశాంగ మంత్రి శ్రీ ఆదం మాలిక్ నేడు చేసిన ప్రతిపాదన అమెరికాకు ఆమోదయోగ్యమేనని అధ్యక్షభవనం ప్రతినిధి శ్రీ జార్జిక్రిస్టియన్ నేడు విలే

అవీ - ఇవీ - అన్నీ

రాజారావుతో షీలా

'షీలా' నటన కాస్త పోయినా రూపురేఖలు తెనుగు ప్రేక్షకులు కనీసం చప్పట్లు చిత్రం ద్వారానైనా పరిచితాలు. షీలా మళయాళంలో తార. తమిళంలో ప్రవృత్త నటి. తెనుగులో హీరో ఎన్. టి. ఆర్. తో యీమెను ప్రతిసు ఫిలిప్సు వారు నటింప జేయాలనుకుంటున్నారు. వీరింకా తను తొలి చిత్రానికి పేరు పెట్టలేదు. ఎస్. డి. లాల్ దర్శకత్వం ఎస్. ఎస్. లాల్ ఫోటోగ్రాఫీ అంటాయి. యీ చిత్రంలో రాజబాబు, రాజనాల, రమణారెడ్డి, రూపాదేవి, జ్యోతిలక్ష్మి ముఖ్యులు నటిస్తారు. దీని సంభాషణలు శ్రీమతి లత్వ రచన కవి ఆర్. కె. షణ్ముగానివి.

సినిమా నేర్పిన పాఠాలు

పోలీసుల్ స్టంటు చిత్రాలు నేర చిత్రాల అల్లరిమూకకు ఎలాంటి పాఠాలు నేర్పుతున్నాయి ? అన్న ప్రశ్న వేసే నెరుగుచున్నవి లేదు. బొంబాయిలో యిటీమ సెంట్రల్ రోడ్ అనే చిత్రంలో ఒక గుంపు అల్లరి చేసే విధంగా అయితే స్టైలు గొలుసులో బాగా సొరలను అటకాయించారో అదే విధంగా కొంత మంది గ్యాంగ్ బొంబాయిలో రైలు ప్రయాణీకులను అల్లరిపాలుచేయటం ప్రారంభించారు. వీరిని పోలీసులు పట్టుకున్నారు. లోగడ బొంబాయిలో పోలీసుల్ చిత్రంలో ఒక బ్యాంకు దొంగతనం చూసిన గుంపు ఆ పద్ధతులను ఆచరణలో పెట్టి పగాలకు

బొంబాయిలో సినిమాల ప్రారంభం

మనం అనుకున్నట్టే, నిర్మాతలు పంపిణీదారులు, ఎగ్జిబిటరులు సమిష్టి కుటుంబం అనిపించుకున్నారు. బొంబాయి లో ప్రతిష్టంభన తర్వాత, సంక్షోభం తర్వాత పట్టు కేలకు నిర్మాతలకు ఎగ్జిబిటర్లకు డిస్ట్రిబ్యూటర్లకు మధ్య గతవారం ఒప్పందం కుదిరింది. కాని అందులోని వివరాలు మాత్రం ప్రకటింపబడలేదు.

అయితే సన్నిహిత వర్గాలద్వారా తెలియవచ్చిన దేమంటే థియేటర్లలో మొదటివారం వర్సెంటేజి 50%– 45%– తర్వాతివారం, 3 వ వారం 40% ఆ తర్వాత వారాలున్నూ అనుకున్నారట. థియేటర్ ప్రాపర్టీస్ 62½ అనుకున్నారట. అయితే బొంబాయిలో థియేటర్ బొమ్మలు వేసే తరుణంలో కలకత్తా ప్రజలకు అటువంటి అదృష్టం యింకా పట్టలేదు.

అక్కడ థియేటర్లన్ని బంధై పోయి వున్నాయి. సినిమా సిబ్బంది వేతనాల విషయంలో పేచీ వచ్చి సమ్మె చేస్తున్నారు. థియేటర్ సొంత దారులు అవి మూసేశారు. ప్రభుత్వంజోక్యం చేసుకుని థియేటర్లు ప్రారంభిస్తేనే గాని కొత్త లైసెన్సులు యివ్వమని ఉత్తర్వు జారీ చేసింది.

'రాము'లో ఎన్. టి. ఆర్.

ఔట్ డోర్ స్టూడియో

స్టుడియో అంటే 'అవుట్ డోర్' షూటింగు అని సాధారణంగా అర్థం. అందులో 'ఫ్లోర్' మీద సెట్ వేయటంకే తగిన 'షెడ్'లూ' నుంచి, కాంటీను,తరా, అన్ని సౌకర్యాలు వుంటాయి. కాని 'అవుట్ డోర్' అంటే యూనిట్ పూర్తిమీదనో అనుకున్నాడో పడటం అన్నమాట. మరి అందరూ బొంబాయికి దగ్గరగా అవుతాయి నుంచి కన్యాకుమారిదాకా హీరోయిన్లు పరిగెత్తి పాడుతూనే చెట్టు చుట్టూ పితుక్కుంటూ నిర్మాత పొమ్మన్నా నూనెట్ తలగుమ్మ్ కరేదని రాబోలు బొంబాయి శివార్లలోనే ఒక అవుట్ డోర్ షూటింగ్ స్టుడియో కూడా ప్రారంభిస్తుంది. దీన్ని శ్రీ గోపాలయ్య అనే ఆయన నిర్వహిస్తున్నారు. అందులో అడవులు, నెలమేళ్ళు కొండలు పల్లెటూరు అన్నంటితోపాటు, "నానా అమ్మకు నమస్కారం నిన్ను కలిగా" అని అవుట్ డోర్ షూటింగుగురించి యూనిట్ గొప్పచెప్పుకుంటుంటే ఆశ్చర్యపడకుండా వుండేలా? మేకప్ రూంలు మొదలు క్యాంటీన్లదాకా అన్ని సౌకర్యాలు వుంటాయి. సరిగా కాటేజీలు అవీ కూడా వుంటాయిట! "అవుట్ డోర్" కూడా మరీ మరీ పొగుడుకోలేదన్నమాట!

నీగ్రో లవట్ల మార్లిన్ బ్రాండో సానుభూతి

ఇంగ్లండ్‌లో పోలీసులతో జరిగిన యుపాకి ఘర్షణలో అయిదుగురు బాసిన నీగ్రోనాయకుడు గాబ్రియల్ పట్టుపాడుభూతాని ప్రఖ్యాత హాలీవుడ్ నటుడు మార్లిన్ బ్రాండో చూపుతున్న సానుభూతి ఆశ్చర్యకరమే అయినా అయిన జరిగిన సంగతిగానే యీ శ్వేతజాతీయుల దురంతాలను ఖండించాడు. నీగ్రోల సభతో యిలా ప్రసంగించాడు.

'వ తో' దృశ్యాలలో ఒక దృశ్యం

'ఉబ్బారాయుడు, నుబ్బారాయుడు' చిత్రంలో నాగేష్

సుజాతా ఫిలిమ్

సుజాతా ఫిలిమ్సువారి చిత్రానికి పాటలు రికార్డు అయినాయి. డైరెక్టర్ వి. రామచంద్రరావు. 7 రీళ్ళు పూర్తి అయినాయి. దీనికి సంగీతం కోదండపాణి. మాటలు రాధాకృష్ణ. పాటలు ఆరుద్ర, దాశరథి మున్నగువారు.

కలసివచ్చిన అదృష్ట

ఎన్. వి. ఎస్. ఫిలిమ్సు నారు తమ రెండో చిత్రానికి కలసివచ్చిన అదృష్టం అని పేరు పెట్టారు. హిందులో ఎన్. టి. ఆర్. హీరో. ఆరు రీళ్ళు దాకా పూర్తి అయింది.

సినిమా జాతీయం సమస్య

'జాతీయం చేసేయ్' అనేది యీ మధ్య సంచెం విరోదాత్మకమైన చమత్కారోక్తిగా వినబడుతున్నది. అన్నింటికన్న ముఖ్యంగా 'జాతీయం' చేయడానికి వీలు లేనిది 'సినిమా' వీన్ని 'జాతి' సరదాగా చూస్తుంది. జాతీయం చేస్తే ఎలా చూస్తుందో చెప్పలేని స్థితి. అయినా పంజాబ్ ముఖ్యమంత్రి లచ్‌మన్ సింగ్‌గిల్ గారు పంజాబ్ రాష్ట్రంలో సినిమాలు జాతీయం చేస్తేనూ అనుకుంటున్నారు. ఎంతవరకూ చేస్తారో చూద్దామన్నట్లు నిర్మాతలు ధీమాగా వున్నారు. ఇంతకీ సమ్మెలు బంద్‌లు సినిమాను పీడిస్తున్న యీ తరుణంలో కలకత్తా బొంబాయిలు సినిమా వాల్‌పోస్టర్‌ల స్థానే యీ 'బంద్'లు 'యిబ్బంద్'పోస్టర్‌లు చూశారు. కాని అలాంటి వేం లేకుండా వున్న తెలుగుదేశపు చల్లని చిత్ర సీమ—యిటీవల పోస్టర్‌లమీద పన్ను పడటంతో గోడలమీద వాటిని అంటించడం తగ్గించేసింది.! ఇదివరకు "నేను సినిమా స్టార్‌నోయ్ చిన్నవాడా! నా బొమ్మ వూరు వూరూ గోడ గోడా" అన్న నినాదంలో సూర్యుడొచ్చింది. సినిమా పోస్టర్‌లు అక్కడక్కడ కనబడుతున్నాయి. లోగడ ఎక్కడపడితే అక్కడ పట్టకపోతే మదతపెట్టి మరీ అతికించే వీటిని ప్రేక్షకుడు వెతుక్కుంటే కనపడే చోట్ల అంటిస్తున్నారు. సినిమా అడ్వర్‌టైజుమెంట్‌లను వేరే పరిశీలించి వాటికో పద్ధతి పెట్టాలన్న పరిశ్రమ మాటను యింకా ప్రభుత్వం ఆలోచించాల్సివున్నది.

తెనుగుదేశంలో సినిమా మీద మోజు తగ్గలేదుగాని పోస్టర్ లేని వెలితి కనపడుతోందని మొట్టమొదట సరీ అటుపూనే ప్రేక్షకులు కొందరన్నారు. —క్రిటిక్.

"సెక్సు సన్నివేశాలు కర్మా ముద్దులేనయం!"

ముద్దుల సన్నివేశాలు బారీడు చిత్రాలలో అసహ్యమనిపించడమే, యిప్పుడు నిర్మాతలు ప్రేమ సన్నివేశాలలో దర్శకులు అనుసరిస్తున్న 'అల్పం పర్దాలేని' 'ప్రేమ ప్రక్రియ' లను సూచి చెప్పింది సిం మాన్యనని ప్రీతిం సెన్సార్ ఉద్యోగంలో ఉన్న ఒకరు యు. ఎస్. వి. విశేషరిలో యింటర్వ్యూలో చెప్పారు.

అసలు భారతీయ చిత్రాలలో ముద్దు లెందుకు వద్దంటున్నారో, వాటిని పాశ్చాత్య చిత్రాలలో ఎందుకు ఉండనిస్తున్నారో సరిగ్గా వివరించడమే జరగ లేదని 'సెన్సార్‌షిప్'లో సంబంధమున్న యీ ప్రతినిధి అన్నారు.

మద్రాసులో యీ మధ్యనే ప్రదర్శించిన డకోస్లవేకియా చిత్రాలలో చుంబన ప్రక్రియను కొట్టవచ్చినట్లు చూపడం గమనించామనీ, అదే మన సెన్సార్ కత్తెర ఎన్నటికీ అనుమతించదనీ ఆయన అన్నారు.

ఆయన యిలా అన్నారు :—

ప్రేమకు చిహ్నమైన యీ ప్రక్రియను పాశ్చాత్యులకుని దేశమైనా భారతదేశంలో నిషేధించడం పెద్ద తప్పుని పని.

దీన్ని నిర్మించేటందుకు ఒక సంఘం ఎందుకు దేయటం ? కేవలం లోక జ్ఞానం ఉంటే చాలు కదా ?"

ఈ సుదీర్ఘమైన ఉపన్యాసంలో భారతీయ చిత్రాల్లో ఎప్పుడూ ప్రేమ సన్నివేశాల్లో కథా నాయకుడు నాయకుని సంప్రదు టూర్లో, రోటలోనో వెంటాడటం చూపుతూ ఉంటారని యిది మన వినుగ్గా ఉంటుంది అని ఆయన చెప్పారు. పైగా యీ భారతీయ చిత్రాం ప్రణయానికి పాశ్చాత్య చిత్రాల ప్రణయానికీ తేడాఉంది. ఇది పూహించ లేనిదిగా ఉంటాయి.

ఒక్క "సౌండ్ అండ్ డెత్రైల"లో తప్ప మరే పాశ్చాత్య చిత్రంలోను మనకి ప్రేయసీ ప్రియులు ఒకరి నీద ఒకరు పొర్లులా ఉన్న దృశ్యం కానరాదు కాని భారతీయ చిత్రాలలో ముఖ్యంగా దక్షిణాది చిత్రాలలో యీ 'పొర్లుటం' లనే సన్నివేశాలు నిర్మాతలు నెడుతూనే ఉన్నారు. మళయాళి చిత్రాలు తప్ప తతిమ్మా దక్షిణాది చిత్రాల్లో సెక్సును అరిగా పాడతారని యీయన అభిప్రాయం.

పైగా వీరు సెక్సును చాలా అసభ్యంగా చూపుతారని ఆయన అభిప్రాయం.

ఇదంతా సెన్సార్ ఉద్యోగి యింకా యీ విషయాలు పేర్కొన్నారు : 1967లో దక్షిణాదిన సెన్సార్ అయిన 190 చిత్రాలలో సగంపైగా ఎట్టి కత్తిరింపులు లేకుండానే "యు" సర్టిఫికేట్ సంపాయించాలి.

మలయాళి చిత్రాలు చాలా శుభ్రంగా ఉంటాయి. అవి యింత వరకు కత్తిరింపులకు గురి కాలేదు. దేశంలో జాతీయత,దేశభక్తి ప్రేరేపితమైన చిత్రాలు ఎక్కువగా రాలేదు.

'అత్తగారూ – కొత్త కోడలు'లో సూర్యకాంతం, విజయనిర్మల

బొంబాయి పూనా రోడ్లలో దగా?

లోగడ రాజశ్రీ గ్రిగరీ పాప్ మాన్ ని నోరుగా మార్చి పెళ్లి చేసుకుని కొత్త సంవత్సరం ప్రారంభంలో పూనానుంచి బొంబాయి వస్తూ కారు ప్రమాదానికి లోనైంది. సరిగ్గా అదే రోడ్డుకి యింకొంటి సినిమా తారలంటే యిష్టమైనా అయిష్టమైనా కాని యిప్పుడు వైజయంతిమాల డా. బాలిని పెళ్లి చేసుకుని కులాసాగా, అదే రోడ్డుమీద వెళ్తూవుంటే కారుకి యింకుముందు అదేచోట ప్రమాదం జరిగింది. కారు ముక్కలు ముక్కలైంది. వైజయంతి నూలికీ, భర్తకీ ఏమీ లేదు. కారులో వున్న యితరులకు కూడా గాయాలు అవలేదుట !!

అమెరికాలో సెక్స్ చిత్రాలపై సుప్రీంకోర్టు తీర్పు

అమెరికాలో మరీ ఎక్కువ సెక్సుదృశ్యాలు గల అమెరికన్ చిత్రాలు సిల్లలు చూడరాదనే దర్శన్ రాష్ట్రం చేసిన అభ్యర్థన యిటీవల సుప్రీంకోర్టు త్రోసిపుచ్చింది.

ఇట్టి చిత్రాలు పిల్లలనుంచి సెన్సారు చేయాలని రాజ్యాంగంలోగల మూడవ సవరణలోనే మీ కోర్టులభిప్రాయపడ్డది.

మద్రాస్ పరిషత్సు అసోసియేషన్‌వారు ఏప్రిల్ 14 న ఉస్మాన్‌ఖాన్‌లో నిర్వహించిన సేవా పత్రికా ప్రదర్శోత్సవం సందర్భంలో సమాచారమంత్రి శ్రీమతి సత్యవాణి ముత్తు శ్రీమతి జమునకు సత్కారం బహూకరిస్తున్నారు.

జాతీయ ఫిలిం అవార్డులలో మార్పుల యోచన

కేంద్ర ప్రభుత్వం సినిమాలకు యిస్తున్న అవార్డులలో మార్పులు చేయాలని యోచిస్తున్నది. ప్రదానానికి నటీ నటులకు ఆస్కార్ మాదిరి ఫలకాలు యివ్వాలని కూడా యోచిస్తున్నది.

ఫీచర్ చిత్రాలలో ప్రథమ ద్వితీయ బహుమతులుంటాయి. డైరక్టర్‌కి ఉత్తమ బహుమానం 5 వేల రూపాయలు ఒక ఫలకం, సినిమాటోగ్రాఫీకి రెండు బహుమతులు ఒకటి రంగులకు ఒకటి నలుపూ తెలుపుకు ఉంటాయి.

ఉత్తమ నటుడు, నటి, సహాయనటి, సహాయ నటుడు వీరికి ఫలకాలు.

పిల్లల చిత్రానికి సంగీత దర్శకత్వానికి స్క్రీన్ ప్లేకి కూడా బహుమతులుంటాయి. ప్రాంతీయ బహుమతులు 14 ఉంటాయి. రజత పతకాల మార్చారు ప్రాంతీయ ఉత్తమ చిత్రాలకు యిస్తారు.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్సు ఏ. వి. సుబ్బారావు నిర్మాణంలో ప్రత్యేకత ఒక చిత్రం నిర్మాణ చేయనున్నట్లు తెలుస్తోంది. దీని కథ రాసిన సీతారామన్ కూడారు. జాలై నటి యిది సెట్ పిదిపి పోగలదు.

'అనూయకుడు'లో జమున

శివసేనకు మద్రాసు హెచ్చరిక

ఒక రకంగా చూస్తే ప్రేక్షకుల చప్పుడేగదా సినిమా పుంది అనిపిస్తున్నది. విద్యార్థులు కూడా ప్రేక్షకులేగా. మద్రాసులో హిందీ సినిమాలు ఆడనివ్వలేదు ఆ మధ్య. బొంబాయిలో మద్రాసు హిందీ సినిమాలు ఆడనివ్వలేదు. శివసేన పెద్ద ఉద్యమం చేసింది. తీరా అది తగ్గింది అనుకునేసరికి మళ్ళీ నిర్మాతలే పికెటింగు చేశారు. ఇప్పుడు బొంబాయిలో సినిమాలు మద్రాసులోహిందీ సినిమాలు కూడా ఆడుతున్నాయి. మద్రాసులో 'ఆరవండ్ ది వరల్డ్' "బార్" "సంగమ్" యీ మధ్యనే విడుదలయ్యి సాధన యాత్ర సాగిస్తున్నాయి. అయితే విద్యార్థులు అల్‌టిమేట్ కనుక 18 న మహారాష్ట్రలో బొంబాయిలో గనుక శివసేన మద్రాసు హిందీ సినిమాల పైదేశం చేయడంచే తాము తమ హిందీ సినిమా ప్రదర్శన వ్యవహార పద్ధతులను తిరుగదోడు తామని హెచ్చరిక చేసింది.

* * *

పింగళి స్క్రిప్టులో లక్ష్మీ ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారు నాగుందరి కథ అనే జానపద చిత్రం తీస్తున్నారు. డైరెక్టరు వి. కామేశ్వరరావు, సంగీతం ఘంటసాల.

* * *

హాలరీ ప్రొడక్షన్స్‌వారు 'ద్రవుడవీరస్త్రీ హరణం' తీస్తున్నారు. ఇందులో శోభన్ బాబు ప్రభాకరరెడ్డి నటిస్తారు. దర్శకత్వం: సీతారాం, తర్జుమా: పాలి, సంగీతం: టి.వి.రాజు.

అత్త - కోడళ్ళ

కల్పనా చిత్రాలవారి అత్తగారు కొత్తకోడలు సూర్యకాంతం, విజయనిర్మల, జయంతి, రమాప్రభ, కృష్ణ, సత్యనారాయణ, పారదాస్ నల్లరామలింగయ్య, రాజబాబు మొదలగు నటించారు. డైరెక్టర్ నంజీ. నిర్మాత రాజారావు.

చుట్టరికాలు

శ్రీదేవి కంబైన్స్ వారు శ్రీధర్ రామిందుతున్న "చుట్టరికాలు" చిత్రంలో నాగయ్య, గుమ్మడి, రెలంగి, రోజారమణి నల్లరామలింగయ్య, అల్లు రామలింగయ్య, జయంతి హేమలత, కుమారి లక్ష్మి, రాజ్యప్రభ విజయశ్రీ ముద్దగు తారలే కాకుండా, అతిథి పాత్రలుగా—రాజారావు, కృష్ణ, సుమారి, సత్యనారాయణ, రాజబాబు ప్రభృతులు కూడా నటిస్తున్నారు.

ఈ చిత్రానికి సోలేటి శివరావు దర్శకత్వం, సంభాషణలు : పాలగుమ్మి పద్మరాజు, పాటలు : వాకరథి, కొసరాజు, సి. నారాయణరెడ్డి, శ్రీశ్రీ, సంగీతం : ఘంటసాల.

అందం కోసం పందెం

ప్రసిద్ధి పిక్చర్స్ వారి సరాసరి శ్రీధర్ రచనలో ఉన్న "అందం కోసం పందెం" యిప్పటికి 8 రీళ్ళు పూర్తి అయింది. ఇటీవలే కుప్పతూరు అనే వో గ్రామంపక్క అవుట్‌డోర్ షూటింగు పూర్తిచేశారు. వాహిని స్టూడియోలో బ్రహ్మాండమైన సెట్టు వేసి పరో పెద్దయెత్తున చేయబోతున్నారు. భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ సెట్‌లో ముఖ్య సన్నివేశాలు షూట్ చేయాలనుకుంటున్నారు. రచన : సీటూరి, సంగీతం : కోదండపాణి.

కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ, మిక్కిలినేని, రాజబాబు, కాంతారావు, విజయలలిత, రత్నశ్రీ, సాధన ప్రభృతులు నటిస్తున్న జానపద చిత్రానికి వై. వి. కృష్ణయ్య నిర్మాత.



ఉచితం!
5 ఇరాస్మిక్ పట్టు-మెత్తని పదను బ్లేడ్లు
సిగ్నల్‌తో సహా బహుమాన ప్యాకెట్టులో

సిగ్నల్ టూత్‌పేస్టులోని ఎఱ్ఱవారలలో మీ నోరంతటిని క్రిములనుండి సురక్షితంగా నుంచుటకు క్రిమి నిరోధక హెక్సాక్లోరోఫీను ఉన్నది. సిగ్నల్ టూత్‌పేస్టులో మాత్రమే మీరు కళ్ళారా చూడగల ఏంటిసెప్టిక్ పదార్థమున్నది. ఇప్పుడు 5 ఇరాస్మిక్ పట్టు-మెత్తని పదను బ్లేడ్ల ప్యాకెట్టు మీద కొనే ప్రతి సిగ్నల్ టైయుంట్ సైజు ట్యూబుతో లభిస్తాయి. మీకు ఉచిత ఉపహారం!
ఈ దినమే తీసుకోండి!
త్వరపడండి! స్టాకులు మితం

ఇరాస్మిక్ పట్టు-మెత్తని పదను బ్లేడ్లు -విదేశపు బ్లేడులంతటి పిత్తమమైనవి!

సిగ్నల్‌తో మీ నోరును క్రిముల బారినుండి పూర్తిగా రక్షించుకోండి

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి [illegible] ఉత్పత్తి

లింటాస్ .SG.11-140 TL

ఆంధ్ర ప్రభుత్వ సబ్సిడీలు

ఆంధ్ర రాజధానిలో నిర్మించే చిత్రాలకు యిచ్చే ఆంధ్ర ప్రభుత్వ సబ్సిడీల పథకాన్ని మరో రెండేళ్ళపాటు పొడిగించారని లోగడ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పథకం యిప్పుడు మార్చి 31 తో అయిపోయింది.

ఈ పథకం ప్రకారం యింత వరకు ఆంధ్ర ప్రభుత్వం 8 లక్షల రూపాయలు ఆయా నిర్మాతలకు యిచ్చింది.

హైదరాబాదులో నిర్మించబడ్డ 15 చిత్రాలు యీ పథకాన్ని పొందాయి.

ఈ పథకం 1964లో ప్రారంభించారు. అప్పుడు 3 సంవత్సరాలు పొడిగించారు. మరియొక 2 సం॥ పొడిగించారు. ఇప్పుడు మరో రెండేళ్ళు పొడిగించారు.

ఈ సబ్సిడీపొందిన చిత్రాలు సుశీల్కుమార్, దా. చక్రపాణి, సుమంగళి, మరాగ సుకులు, అంతస్తులు, జమీందారు, సుడిగుండాలు—మనుతలు, పదర్థాలు, లేనివనులు, అస్త్రపరులు, ఆత్మగౌరవం, చిలకగోరింక, ఆస్కార్‌మూవీ, (హిందీ) కారిరోడ్ (తుళుదూరం) మూవా సుగుణ (కన్నడం) అస్కార్‌మూవీకి పాలకవేలు.

సొసైటీ ప్రొడక్షన్స్‌వారి "బంగారయ్య" చిత్ర ప్రారంభోత్సవ సందర్భమున 14—4—68 న తీసిన ఫోటో ఎడమనుండి కుడికి కలుతిరావు, కాశీనాథ్‌తాత, సురేష, జి. యస్. స్వామి, రామమోహన్, క్రొత్త నటులు పద్మలు వెంకటేశ్వరరావు, క్రిష్ణమాచార్యు నిర్మాత, దర్శకుడు భరద్వాజ, మేకప్ శివరామ్ ప్రభృతులు గలరు.

విచ్చేయండి!
శివేశ్వర లాడ్జి
బోర్డింగ్ & లాడ్జింగ్
రాజభవన్‌రోడ్, లక్డీ-కా-పూల్
హైదరాబాద్ (ఆంధ్ర
పనిప్రారంభమైంది
శాఖాహార ఫలహార శాల నరియు
జన శాల (నన్ బోర్డ్)

సర్జరీ యోగ్యత
ఆపరేషనులు, ఎక్స్‌రే పాటములన్నీ
29 సంవత్సరముల అనుభవంగల తిరునాళూర్
ఎన్.ఎ.బ్యూట్ పరంధామ్ స్మృతిగాంచిన డా.
రవివారు DHS DEH పారిస్ డిప్లమా
జర్మనీ, స్విట్జర్లాండ్ DDRగారిచే తయారు
చేయబడిన పాటములు. చాలా తక్కువధరలు.
వివరాలకు: హోమియో హామియో ఇన్‌స్టి
ట్యూట్, 334, కంబంచెట్టివీధి, సందరాను-1

ట్రెయినింగ్
నెలకు రు. 120నుండి రు.220 జీతములుగల
టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులగను,
సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లుగను
P. U. C., H. S. C. S. S. L. c. &
Matric Passed or Failed (Boys &
Girls)కు శిక్షణ యివ్వబడును. రు. 1
ఎం. ఓ. పంపిన ప్రాస్పెక్టస్ & అప్లికేషన్ ఫారం
అడ్మిషనుకు పంపబడును Principal,
B. T. & T. T. College, 1/12,
Brodipet, Guntur-2. (Regd by Govt)

తప్పక చూడండి!
3-5-68 నుండి
గుంటూరు - బ్రాడీపేటలో
4-5-68 నుండి
విజయవాడ
జైహింద్ టాకీస్‌లో
అతిత్వరలో
నెల్లూరు విశాఖపట్నం
రాజమండ్రి - కాకినాడ

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
జమీందార్
స్క్రీన్‌ప్లే & డైరెక్షన్:
సి. మధుసూదనరావు
నిర్మాత: తిమ్మారెడ్డి కృష్ణమూర్తి
— వాణి రిలీజ్

50 వరోజు
VIJAYA SURESH COMBINES
విజయ సురేష్ కంబైన్స్
పాపకోసం
నిర్మాత డి.రామానాయుడు * దర్శకత్వం జి.వి.ఆర్.శేషగిరిరావు
పర్యవేక్షణ: కె.ఎస్.ప్రకాశరావు
'పాపకోసం' పాటలో మీరు పాల్గొన్నారా? ముగింపు తేది 15-6-68

సుందర్‌లాల్ నహతా సమర్పించు
పద్మశ్రీ నాగేశ్వరరావు అపూర్వాభినయంతో
రాజ్యం ప్రొడక్షన్స్ వారి
3 వవారం
గోపులగోపన్న
దర్శకత్వం: సి.యస్.రావ్
సంగీతం: ఘంటసాల
నిర్మాతలు: శ్రీధరరావు * లక్ష్మీరాజ్యం
స్టూడియో సారథి (హైదరాబాద్)



రాజ్యం రిలీజ్
MOULI'S

నటరత్న శ్రీ N.T.R శత దినోత్సవ చిత్రాలు కోకొల్లలు
కాని
పద్మశ్రీ N.T.R తొలి శత దినోత్సవ చిత్రం
మాదికావడం, మాకెంతో గర్వకారణం.

మంజులావారి
చిత్రం
నిలువుదోపిడి
నిర్మాత:-
U. విశ్వేశ్వరరావు, B.Sc;
దర్శకత్వం:-
C.S. రావు, B.A. (Litt.)

వ, రోజు

సంగీతం... K.V. మహాదేవన్ + కళ... S. కృష్ణారావు + కూర్పు.. R. హనుమంతరావు + నృత్యం.. తంగప్పన్ + రచన.. T.P. మధురథి..
ఫొటోగ్రఫీ.. G.K. రాము
నిర్వహణ.. K. రాధాకృష్ణ
JOTHEE